


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, డిసెంబరు 28, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




2లో

## కాంగ్రెస్ హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం

ఎపి తెలంగాణ నేతలకు బాధ్యతలు



## ఈడీ దర్యాప్తును నిలిపివేయండి

రోహిత్‌రెడ్డి రిట్ పిటిషన్

నేడు విచారణ జరుపనున్న హైకోర్టు

2లో



## బాలికా విద్యలో స్వర్ణయుగం

తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం : కవిత

5లో

## డబుల్ కాదు ట్రుబుల్ ఇంజన్ సర్కార్



ఉద్యోగాలు ఇచ్చేది మనం..ఊడగొట్టేది వారు

పక్కనున్న కర్ణాటకలో కూడా మన సంక్షేమం లేదు

నేటినుంచి రైతుబంధు నగదు జమ చేస్తామన్న హరీష్‌రావు

కోహిర్ మండలం దిగ్వాల్‌లో డబుల్ బెడ్రూం ఇళ్లు ప్రారంభం

జహీరాబాద్‌లో అభివృద్ధి పైలాన్ అవిష్కరణ

సంగారెడ్డి జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

సంగారెడ్డి,డిసెంబర్27 :బీజేపీది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు ట్రబుల్ ఇంజన్ సర్కార్ అని మరోమారు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. పక్కన ఉన్న కర్ణాటకలో బీజేపీ సర్కార్ ఉన్నా.. మన రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు కర్ణాటకలో ఎక్కడ ఉన్నాయన్నారు. బుధవారం నుంచి రైతుల ఖాతాల్లో రైతుబంధు సాయాన్ని జమచేసి, అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఎంపీపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణికర్‌రావు, చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌తో కలిసి సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వాల్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభించి, లబ్దిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. సంగారెడ్డి జిల్లాలో ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జహీరాబాద్‌లో రూ.97 కోట్లతో నిర్మిస్తున్న అభివృద్ధి పనుల పైలాన్‌ని మంత్రి మంత్రి హరీష్ రావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రం తీరును ఎండగట్టారు. నియ్యత్ ఉంటే బర్కత్ ఉంటది.. బీఆర్‌ఎస్ సర్కార్ చేసిన సాయాన్ని మీరంతా గుర్తుపెట్టుకోవాలి. ఢిల్లీలో బీజేపీ పార్టీ ఉన్నది. ఏం ఇచ్చింది. ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టిన్రు. బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులను అర్ధాంతరంగా తీసేసిన్రు. అన్నిటినీ ప్రయివేట్ పరం చేస్తున్నరని మండిపడ్డారు. 'సంగారెడ్డిలో ఉన్న ఓడీఎఫ్ ఫ్యాక్టరీ భూముల్ని కేంద్రం అమ్ముతుంది. ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టేది బీజేపీ అయితే ? ఉద్యోగాలు ఇచ్చేది బీఆర్‌ఎస్ పార్టీ అన్నారు. పన్నులు పెంచేది బీజేపీ అయితే.. పనులు చేసుడు బీఆర్‌ఎస్ పార్టీ పని' అని అన్నారు. ఁాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు భారీగా పెరిగాయని మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. వైద్య సీట్లలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానానికి చేరిందని, రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లకు కటాఫ్ మార్కులు భారీగా తగ్గాయని తెలిపారు. 8.78లక్షల నీట్ ర్యాంకుకు రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీటు వస్తుందని అన్నారు. కొత్తగా 8 వైద్య కళాశాలలతో మరో 1,150 సీట్లు అందుబాటులోకి వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. బి-కేటగిరీలో 80శాతం స్థానిక రిజర్వేషన్లతో ప్రయోజనం ఉంటుందని, రిజర్వేషన్లు

(మిగతా 2వ పేజీలో)



## ప్రభుత్వ తీరుపై సర్పంచ్‌ల ఆగ్రహం

వాంకిడి మండల

సర్పంచ్‌ల మూకుమ్మడి రాజీనామా

ఆదిలాబాద్,డిసెంబర్27 : రాష్ట్ర ప్రభుత్వం తీరుపై సర్పంచులు తిరగబడుతున్నరు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన నిధులను దొడ్డిదారిన మళ్లించడంతో బీఆర్‌ఎస్ సర్పంచులు రాజీనామాలకు సిద్ధమవుతున్నారు. పలు చోట్ల మూకుమ్మడి రాజీనామాలు చేస్తుండగా .. కొన్ని చోట్ల ఆందోళనకు దిగుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని 18 మంది సర్పంచ్ లు ఇవాళ బీఆర్‌ఎస్ పార్టీకి ముక్కుమ్మడిగా రాజీనామా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను తమకు తెలియకుండానే మళ్లిస్తున్నారని .. ఏజెన్సీ ప్రాంతంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ ఛైర్మన్ కోవలక్ష్మి ఆదివాసీ సర్పంచ్‌లను పట్టించు కోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను.. అధికారులు తమకు తెలియకుండా దారిమళ్లిస్తున్నారని ఆరోపిస్తూ

(మిగతా 2వ పేజీలో)

## మంచు తుఫాను బీభత్సం


అమెరికాలో 60 మంది..

జపాన్‌లో 17 మంది మృతి



అగ్రరాజ్యం అమెరికాలో మంచు తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన మంచు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుఫాను కారణంగా అమెరికా వ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు 60మందికి పైగా మృత్యువాత పడ్డారు. మంచు తీవ్రత మరీ ఎక్కువగా ఉండటంతో రహదారులన్నీ కనిపించటం లేదు. దీంతో చాలా చోట్ల ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు. చాలా నగరాల్లో కరెంటు సరఫరా ఆగిపోయి ఆ ప్రాంతాలన్నీ చీకటిమయమై పోయాయి. రోడ్లపై మంచు పేరుకుపోవడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం రాలేని పరిస్థితి నెలకొంది.

(మిగతా 2వ పేజీలో)



2లో

## ప్రజాక్షేత్రంలో విచారణ ఇప్పటికే మొదలైంది

దొరికిన దొంగలపై నార్కో టెస్టుకు సిద్ధమా?

సీబీఐకి బదలాయిస్తే మీకెందుకు సంబురం?

హైకోర్టు సీబీఐకి ఇస్తే, క్లీన్‌చిట్ ఇచ్చిందంటారా?

పంజరంలో చిలుక మీ పలుకే పలుకుతుందనా?

సీబీఐ అంటే సెంట్రల్ బీజేపీ ఇన్వెస్టిగేషన్..!

సద్దులు మోసిన బీజేపీ.. సుద్దులు చెప్తే ఎలా?

బీజేపీ తీరును తూర్పారబట్టిన మంత్రి కేటీఆర్




2లో

## కరోనా వ్యాప్తి నేపథ్యంలో అప్రమత్తం

ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహణ

ఢిల్లీలో పరిశీలించిన కేంద్రమంత్రి మాండవీయ

గాంధీ ఆస్పత్రిలో అధికారుల పరిశీలన

# బిజెపిది డబుల్ కాదు ట్రుబుల్ ఇంజన్ సర్కార్

పెరగడంతో ఎస్టీ విద్యార్థులకు అవకాశాలు మెరుగయ్యాయని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఎంబీబీఎస్ సీట్లలో తెలంగాణకు తెలిస్థానం, వైద్య విద్య పీజీ సీట్లలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని మంత్రి వివరించారు. దిగ్వాల్‌లో డబుల్ ఇళ్లనుప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని గేటెడ్ కమ్యూనిటీలా డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఇలాంటి ఇండ్లను చూశారా అంటూ మంత్రి ప్రశ్నించారు. అప్పట్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రావాలంటే లంచాలు ఇవ్వాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని స్పష్టం చేశారు. త్వరలోనే స్థలాలున్న వారికి ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. రూ.5.60కోట్ల వ్యయంతో కోహీర్‌లో 88 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించినట్లు మంత్రి చెప్పారు. రూ.150 కోట్లతో జహీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. మాజీ మంత్రి గీతారెడ్డి హయాంలోనే తాగేందుకు నీళ్లు కూడా లేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి ఆపరేషన్లలో సంగారెడ్డి జిల్లా టాప్‌లో నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా తెలంగాణలో ఉన్నన్ని పథకాలు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. కోహీర్‌లో రూ.50కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిని



నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే డయాలసిస్ ఏర్పాటు చేయనున్నట్లు వివరిం చారు. త్వరలో సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారంభించి గోదావరి జలాలను గోదావరికి తీసుకుని వస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

తెంగాణ భూముల రేట్లు పెరగడానికి కారణం ఇక్కడ జరుగుతున్న అభివృద్ధే కారణమని,అన్నివర్గాల ప్రభుత్వం..మన కేసీఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు. అలాగే సంగమేశ్వర, బసవేశ్వర సాగునీరు ప్రాజెక్టులను త్వరలోనే ప్రారంభించి.. గోదావరి జలాలను జహీరాబాద్‌కు తీసుకొస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధే వల్లే భూముల రేట్లు భారీగా పెరిగాయని చెప్పారు. కేసీఆర్ సర్కార్.. అన్ని వర్గాలదని అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత గీతారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో తాగడానికి నీళ్లు కూడా లేని పరిస్థితి నియోజకవర్గం లో నెలకొందన్నారు. సర్కారు దవాఖానాల్లో నిర్వహిస్తున్న ప్రసూతి ఆపరేషన్లలో సంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి హరీష్ రావు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. బుధవారం నుండి రైతుబంధు డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లో వేసి, వారికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఆశ, ఏఎన్ఎంలతో కాసేపు మాట్లాడారు. గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో 86 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని ఏఎన్ఎం, ఆశా వర్కర్లను అభినందించారు. కేంద్ర ప్రభుత్వం వల్లే ఆశ, ఏఎన్ఎంలపై పని భారం పడుతోందని మంత్రి హరీష్ రావు అన్నారు.

# కరోనా వ్యాప్తి నేపథ్యంలో అప్రమత్తం

### ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహణ

### ఢిల్లీలో పరిశీలించిన కేంద్రమంత్రి మాండవీయ

### గాంధీ ఆస్పత్రిలో అధికారుల పరిశీలన




న్యూఢిల్లీ,డిసెంబర్27 : కోవిడ్ కలవరం మళ్లీ మొదలైన నేపథ్యంలో.. మంగళవారం దేశవ్యాప్తంగా హాస్పిటళ్లలో మాక్ డ్రిల్ చేపట్టారు. ఒకవేళ కేసులు పెరిగితే అప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆస్పత్రులు అన్నీ సంసిద్ధం అవుతున్నాయి. కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. మహమ్మారి కట్టడి చర్యలు తీసుకుంటున్నాయి. ఎలాంటి పరిస్థితి అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని నిర్ణయించిన నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు కొవిడ్ సన్నద్ధతపై దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాయి. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్ కొనసాగుతోంది.. ఆరోగ్య సౌకర్యాలు, ఐసోలేషన్ బెడ్లు, ఆక్సిజన్, ఐసీయూ బెడ్లు, వెంటిలేటర్లు, డాక్టర్లు, నర్సులు, ఆయుష్ డాక్టర్లు, ఫ్రంట్‌లైన్ వర్కర్ల లభ్యత.. అలాగే అంబులెన్సు, పరీక్షా పరికరాలు, అవసర మైన మందులు తదితర అంశాలపై సమీక్షిస్తున్నారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ఆరోగ్య మంత్రులు ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు, ఐసోలేషన్ పడకల సామర్థ్యం, ఐసీయూ, వెంటిలేటర్ పడకల లభ్యతను సమీక్షిస్తున్నారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిపై దృష్టి సారించారు. చైనా, జపాన్ సహా వివిధ ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ విజృంభిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను అలర్ట్ చేసింది. దీంతో ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు వీలుగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా కేసులు పెరుగు తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో నిర్ధారణ పరీక్షలు ప్రారంభమయ్యాయి. కొన్ని రాష్ట్రాలు మాస్కులను తప్పనిసరి చేశాయి. ఢిల్లీలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సూక్ మాండవీయ మాక్ డ్రిల్‌ను పర్యవేక్షించారు. నగరంలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లో మంత్రి మాండవీయ పరిశీలించారు. ఇలాంటి డ్రిల్ చేపట్టడం వల్ల మనం ఎంత వరకు సంసిద్ధంగా ఉన్నామో తెలుస్తుందని, ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసుకునే వీలవుతుందని మంత్రి మాండవీయ తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌లోనూ ఇవాళ కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించారు. కోవిడ్ పేషెంట్లు పెరిగితే అప్పుడు ఎలాంటి చికిత్సను అందించా లో హాస్పిటల్ సిబ్బంది సిద్ధం చేశారు. ఎంత వరకు సంసిద్దంగగా ఉన్నామో పరిశీలన చేసుకుంటున్నామని గాంధీ ఆస్పత్రి అధికారులు తెలిపారు. డ్రిల్‌లో భాగంగా కీలకమైన ఆరోగ్య సౌకర్యాల గురించి పరిశీలించ నున్నారు. ఐసోలేషన్ బెడ్స్ ఎన్ని ఉన్నాయి, ఆక్సిజన్ సపోర్ట్ బెడ్స్, ఐసీయూ బెడ్స్, వెంటిలేటర్ సపో÷–టగ్గ÷డ్ బెడ్స్ ఎన్ని ఉన్నాయో తెలుసుకోనున్నారు.

### వ్యాక్సిన్ కోసం అనేక దేశాల్లో ఎదురుచూపు

న్యూఢిల్లీ,డిసెంబర్27 : అనేక ప్రపంచదేశాల్లో వ్యాక్సినేషన్ నేటికీ అందడం లేదు. పలు పేదదేశాలు తమకు వ్యాక్సిన్ కోసం ఎదరు చూస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు పిల్లలకు కొవిడ్ టీకా సంగతి ఎలా అని ఆలోచిస్తున్నాయి. అయితే పేదదేశాల్లో సామాన్యులకు కూడా తగిన సంఖ్యలో వ్యాక్సినేషన్ ఇచ్చే పరిస్థితి లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పలుమార్లు ఇలాంటి దేశాలకు అండగా నిలవాలని కోరుతోంది. కరోనా ఫోర్త్‌వేవ్ ఉధృతి నేపథ్యంలో పిల్లలను వ్యాక్సినేషన్ పరిధిలోకి తెచ్చే దిశగా ప్రపంచ దేశాలన్నీ చొరవచూపే అవకాశాలు ఉన్నాయి. పిల్లలకు కొవిడ్ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన దేశాల జాబితాలో అమెరికా, కెనడా, స్పెయిన్ ఉన్నాయి. ఈ మూడు దేశాల్లో 5–11 ఏళ్లలోపు వారికి టీకాలు వేస్తున్నారు. ఈ తరుణంలో ఇప్పటికే పిల్లల వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన దేశాలపై అందరి దృష్టి పడింది. ప్రపంచవ్యాప్తంగా 37 దేశాల్లో ఇప్పటికే పిల్లల వ్యాక్సినేషన్ జరుగుతోంది. ఇంకొన్ని దేశాలు వచ్చే సంవత్సరంలో పిల్లలకు టీకాలిచ్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాయి. పిల్లలకు వ్యాక్సినేషన్ చేస్తున్న దేశాల్లో ఫ్రాన్స్, ఇటలీ, ఇజ్రాయెల్, ఒమన్, సౌదీ అరేబియా, యూఏఈ, కోస్టారికా దేశాలున్నాయి. 12–15 ఏళ్లలోపు వారికి నేరుగా టీకా రెండో డోసును ఇచ్చేందుకు బ్రిటన్ ప్రభుత్వ ఔషధ నియంత్రణ విభాగం సిఫారసు చేసింది. అర్జెంటీనాలో మూడేళ్లకు పైబడిన వారందరికీ టీకాలు ఇస్తున్నారు. బహ్రైన్, చైనాల్లో 3–11 ఏళ్లలోపు పిల్లలకు, చిలీ, ఈక్వెడార్, ఎల్ సాల్వెడార్ దేశాల్లో 6–11 ఏళ్లలోపు వారికి టీకాలు ఇస్తున్నారు. 12 ఏళ్లు పైబడిన వారికి వ్యాక్సినేషన్ చేస్తున్న దేశాల్లో జోర్డాన్, మొరాకో, గినియా, నమీబియా, దక్షిణాఫ్రికా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్, ఎస్టోనియా, డెన్మార్క్, గ్రీస్, ఐర్లాండ్, లిథ్వేనియా, స్వీడన్, ఫిన్లాండ్ ఉన్నాయి. 14 ఏళ్లు పైబడిన వారికి వ్యాక్సినేషన్ కోసం జింబాబ్వే, 15 ఏళ్లు పైబడిన వారికి టీకాలిచ్చేందుకు మెక్సికో ఆమోదం తెలిపాయి.

# ఈడీ దర్యాప్తును నిలిపివేయండి.. రోహిత్‌రెడ్డి రిట్ పిటిషన్

## నేడు విచారణ జరుపనున్న హైకోర్టు

హైదరాబాద్, డిసెంబర్ 27 : మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద తనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన అభియోగాలను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో భాగంగా ఈడీ ఈ నెల 15న అక్రమంగా ఈ కేసును నమోదు చేసిందని రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈసీఐఆర్ 48/2022 నంబర్‌తో నమోదైన ఈ కేసులో ఇప్పటికే రెండుసార్లు ఈడీ విచారణకు హాజరయ్యానని తెలిపారు. ఇదే కేసులో గుటా వ్యాపారి అభిషేక్, ఎమ్మెల్యేలకు ఎర కేసు నిందితుడు నందకుమార్‌ను కూడా ఈడీ ప్రశ్నించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలకు ఎర వ్యవహారంపై తాను పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈడీ కక్ష గట్టిందని, ఆ కేసులో మనీలాండరింగ్ జరగకపోయినా పీఎంఎల్ఏ చట్టం కింద తనపై ఈడీ కేసు నమోదు చేసిందని వివరించారు. ఈ కేసు దర్యాప్తును నిలిపివేస్తూ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని రోహిత్‌రెడ్డి కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపే అవకాశం ఉన్నది.

### రూ.కోట్లు ఆఫర్‌చేసి బీజేపీలో చేరమన్నారు..

టీఆర్ఎస్ (బీఆర్ఎస్) ఎమ్మెల్యేల కొనుగోలుకు మొయినాబాద్ ఫాంహౌజ్‌లో కుట్ర జరిగిందని, నలుగురు ఎమ్మెల్యేలకు కోట్ల రూపాయలు ఎరవేసి బీజేపీలో చేర్చుకునేందుకు ప్రయత్నించారని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హైకోర్టుకు తెలిపారు. ఈ కుట్రపై తాము పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ 455/2022 నమోదైందని



పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తును త్వరగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్‌ను) ఏర్పాటు చేయడంతో నిందితులపై విచారణ ప్రారంభమైందని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఈడీ హద్దుమీరి తనపై అక్రమంగా కేసు నమోదు చేసిందని, ఎమ్మెలేలకు ఎర కేసుతో ఈడీకి సంబంధం లేదని తెలిపారు. ఎమ్మెల్యేలకు ఎర కేసు నిందితులను బయటపడేసేందుకు ఈడీ ప్రయత్నిస్తున్నదని, అందులో భాగంగానే తన వ్యక్తిగత సమాచారంతోపాటు కుటుంబసభ్యుల సమాచారాన్ని అడుగుతూ పరోక్షంగా బెదిరింపులకు పాల్పడుతున్నదని పేర్కొన్నారు. ఈసీఐఆర్ 48/2022 కేసు నమోదైన రోజే ఈడీ అత్యుత్సాహాన్ని ప్రదర్శించి తనకు సమన్లు జారీ చేయడాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని ఈ కేసును కొట్టేయాలని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హైకోర్టును కోరారు. ఆ పిటిషన్‌లో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, ఈడీ జాయింట్ డైరెక్టర్, ఈడీ డిప్యూటీ డైరెక్టర్–హైదరాబాద్, ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్–హైదరాబాద్‌ను ప్రతివాదులుగా చేర్చారు.

### ఆ కేసు నిందితులతో చెప్పించి.. ఈడీ కేసులో ఇరికించే కుట్ర

ఈడీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని, తన వ్యక్తిగత సమాచారంతోపాటు కుటుంబసభ్యుల సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నదని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 19న తనను విచారించిన అధికారికి బయట వ్యక్తుల నుంచి ఫోన్లు వచ్చాయని, వారి సూచనల మేరకే ఈడీ తనను ప్రశ్నించిందని, ఆ విచారణలో తాను ఇచ్చిన సమాధానాలను ఈడీ రికార్డు చేయలేదని తెలిపారు. ఈ నెల 20న మళ్లీ ఈడీ ఎదుట హాజరైనప్పుడు తనను ఏ కేసు విషయమై ప్రశ్నిస్తున్నదీ తెలియజేయకపోతే జవాబు ఇవ్వబోనని తేల్చిచెప్పానని, అనంతరం మొయినాబాద్ ఫాంహౌజ్‌లో ఎమ్మెల్యేలకు ఎరపై పోలీసులు నమోదు చేసిన కేసులో ప్రశ్నిస్తున్నట్లు ఈడీ అధికారి అయిష్టంగానే బదులిచ్చాడని పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్యేలకు ఎర కేసుకు, మనీ లాండరింగ్‌కు సంబంధం లేదని, తనపై ఈడీ కేసు నమోదు చేయడం చట్ట విరుద్ధమని ఆ అధికారికి వివరించినట్టు తెలిపారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో నిందితుడిగా చంచల్‌గూడ జైలులో ఉన్న నందకుమార్‌ను కూడా ఈడీ ప్రశ్నించిందని, ఆయనతోపాటు ఆ కేసులోని ఇతర నిందితుల నుంచి తనకు వ్యతిరేకంగా వివరాలను రాబట్టి తనను ఈడీ కేసులో ఇరికించే ప్రయత్నం జరుగుతున్నదని వివరించారు. అందులో భాగంగా ఎమ్మెల్యేలకు ఎర కేసు విచారణ జరిగే ఏసీబీ కోర్టులో ఈడీ పిటిషన్ వేసిందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం

### ఎపి తెలంగాణ నేతలకు బాధ్యతలు



న్యూఢిల్లీ,డిసెంబర్27 : ఇప్పటికే భారత్ జోడో యాత్ర చేపట్టిన కాంగ్రెస్ తాజాగా మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం చేపట్టనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయా రాష్ట్రాలకు పరిశీలకులను నియమించింది. తెలంగాణ పరిశీలకుడిగా గిరీష్ చోడంకర్‌ను ఏఐసీసీ నియమించింది. ఏపీ పరిశీలకుడిగా ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించింది. అలాగే పుదుచ్చేరికి వి.హనుమంత రావును కాంగ్రెస్ నియమించింది. ఎపికి చెందిన సాకే శైలజానాథ్‌ను గోవాకు పరిశీలకుడిగా నియమించారు. అలాగే మహారాష్ట్రకు పల్లం రాజును నియమించారు. అస్సాంకు రంజీత్ రంజన్,బీహార్‌కు సుబోధ్ కాంత్ సహాయ్, ఛత్తీస్‌గఢ్‌కుఅరుణ్ యాదవ్ ఢిల్లీకి డాక్టర్ మదన్ మోహన్ ఝా, గుజరాత్‌కు హవేలీ,హర్యానాకు సుభాష్ చోప్రా, హిమాచల్ ప్రదేశ్‌కు రఘువీర్ సింగ్ మీనా,జమ్మూ కశ్మీర్‌కు భరత్‌సింగ్ సోలంకి, జార్ఖండ్‌కు అర్జున్ భాయ్ మోద్వాడియా కర్ణాటకకు పృథ్వీరాజ్ చవాన్,మధ్యప్రదేశ్‌కు ప్రమోద్ తివారీలను ఏఐసీసీ నియమించింది

# ప్రభుత్వ తీరుపై సర్పంచ్‌ల ఆగ్రహం

సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచులు ఎంపీడీవో ఆఫీసు ఎదుట ధర్నా చేశారు. తమ డిజిటల్ సంతకాలు ఫోర్జరీ చేసి 15వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ.. హుజూరాబాద్ ఠాణాలో అదే మండలం చెల్పూర్ సర్పంచ్ మహేందర్ ఫిర్యాదు చేశారు. మండల పంచాయతీ అధికారి వేముల సురేందర్, పంచాయతీ కార్యదర్శి మేకల రాజేందర్ తమ డిజిటల్ సంతకాలు ఫోర్జరీ చేసి డబ్బులు డ్రా చేశారని కంప్లైంట్?లో పేర్కొన్నారు. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు డిజిటల్ కీని తనకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

# మంచు తుఫాను బీభత్సం

విమానాలు, రైళ్లు, ఇతర వాహనాల సర్వీసులను రద్దు చేయాల్సివచ్చింది. బఫెలో ఎయిర్‌పోర్టులో 43 అంగుళాల మేర మంచు పేరుకుపోయిందని ఆ దేశ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. న్యూయార్క్‌లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నట్లు గవర్నర్ క్యాథీ హొచుల్ అన్నారు. రోడ్లపై ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా మంచు పేరుకుపోవడంతో వాహనాలు వెళ్లడానికి వీల్లేకుండా పోయిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో సుమారు 30 నుంచి 40 ఇంచులమేర మంచు కప్పుకుపోయినట్లు తెలిపారు. అక్కడి పరిస్థితిని అధ్యక్షుడు జో బైడెన్ దృష్టికి తీసుకెళ్లినట్లు గవర్నర్ వివరించారు.

### జపాన్‌లో 17 మంది మృతి.. 93 మంది మిస్సింగ్..

అటు.. జపాన్‌లోనూ మంచు తీవ్రతకు 17 మంది మృత్యువాతపడ్డారు. సుమారు 93 మంది కనిపించకుండా పోయారు. చలి తీవ్రంగా పెరిగిపోయి జనం గడగడ వణికిపోతున్నారు. తీవ్రమైన మంచు తుఫాన్ ధాటికి జనం ఇళ్ల నుంచి కాలు బయట పెట్టలేకపోతున్నారు. హీటర్‌లు వేసుకుని ఇండ్లలోనే ఉంటున్నారు. జపాన్‌కు ఉత్తరంగా ఉన్న హొకైడో, దక్షిణంగా ఉన్న క్యుషుతో పాటు అర్చిపెలాగో దీవుల్లో మంచు తీవ్రత మరీ ఎక్కువగా ఉన్నట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఇక్కడ మంచు పొరల స్థాయిలు 1.20 మీటర్ల స్థాయికి చేరాయి.

# బాల్యం నుంచే సంస్కారం నేర్పాలి

రోజుల్లో రాష్ట్రపతి ఎవరన్నది పుస్తకాల్లో చదివి తెలుసుకునే వాళ్లమని.. ఇప్పుడు మీరంతా రాష్ట్రపతిని దగ్గరగా చూస్తున్నారని అన్నారు.సెక్యూరిటీని కూడా పక్కన పెట్టి.. గిరిజనుల దగ్గరకు వెళ్లి వారి గురించి తెలుసు కున్న రాష్ట్రపతి ముర్ము అందరికీ ఆదర్శనీయమని గవర్నర్ తమిళిసై ప్రశంసించారు. కేశవ్ మెమోరియల్ ఇన్ స్టిట్యూట్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి గవర్నర్ తమిళిసై పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె పలు సూచనలు చేశారు. పెద్దలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే కుగ్రామం నుంచి వచ్చిన ద్రౌపది ముర్ము రాష్ట్రపతి అయ్యారని అన్నారు. పటేల్ తీసుకున్న నిర్ణయం వల్ల స్వాతంత్య్రం వచ్చిందన్న ఆయన.. విశ్వగురు స్థానంలోకి వెళ్లేలా విద్యార్థుల ఆలోచనలు ఉండాలని చెప్పారు. 2047కల్లా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని.. దేశాభివృద్ధిలో ప్రజలంతా భాగస్వామం కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటనతో గట్టి బందోబసతు ఏర్పాటు చేశారు. సోమవారం హైదరబాద్ విడిదికి వచ్చిన ముర్ము ఈ కర్యాక్రమంలో పాల్గొన్నారు. ఇక్కడికిరాగేనే ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు.

### ప్రధానమంత్రివి అయితే ఏం చేస్తావు?

ప్రధానమంత్రివి అయితే ఏం చేస్తావని వరుణ్ అనే ఒక విద్యార్థిని రాష్టపతి అడిగారు. దీనికి ఆ విద్యార్థి బదులిస్తూ తాను ఒకవేళ ప్రధానమంత్రిని అయితే ఈ దేశాన్ని సంస్కారంతో నింపే ప్రయత్నం చేస్తానని, మన కళలు, సంస్కృతి, సంగీతం వంటివి పునరుజ్జీవింపజేసే ప్రయత్నం చేస్తానని చెప్పాడు. తొలుత కేశవ్ మెమోరియల్‌లో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను రాష్టపతి సందర్శించారు. కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యంలో పోలీసుది కీలక పాత్ర

ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి సేవలు అమూల్యమని రాష్టపతి ద్రౌపదీముర్ము కొనియాడారు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో ఐపీఎస్ శిక్షణ తీసుకుంటున్న అధికారులతో సమావేశమయ్యారు. పోలీసులకు అప్రమత్తత, నిజాయితీ, సున్నితత్వం అవసరమని పేర్కొన్నారు. పీడితులు, బలహీనవర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచించారు. దేశంలో మహిళా ఓటర్ల శాతం పెరగడం భారత ప్రజాస్వామ్యం సాధించిన అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. స్త్రీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. నార్వే, స్వీడన్, డెన్మార్, బ్రిటన్ దేశాల్లోని పోలీసుల్లో 30 శాతం మంది మహిళలే ఉంటారని, ఆ దేశాలు మానవాభివృద్ధి సూచికల్లోనూ మెరుగ్గా ఉన్నాయని గుర్తుచేశారు. మహిళా పోలీసు అధికారులు దుర్భర పరిస్థితుల్లో ఉన్న తోటి స్త్రీలకు సాయపడాలని సూచించారు. అప్పుడే సమాజంలో గొప్ప మార్పు కనిపిస్తుందని అన్నారు. ఆ తర్వాత రాష్టపతి మిధానీలోని వైడ్ ప్లేట్ మిల్‌ని ప్రారంభించారు. అకడి విశేషాలను మిధానీ సీఎండీ సంజయ్‌కుమార్‌ఝాను అడిగి తెలుసుకున్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు ధర్నాలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణ కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పి వీ శ్యామ్ సుందర్ రావు అధ్యక్షతన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుదగాని హరి శంకర్ గౌడ్ కాసం వెంకటేశ్వర్లు జిట్టా బాలకృష్ణారెడ్డి దాసరి మల్లేశం పడమటి జగన్మోహన్ రెడ్డి రమేష్ నరేందర్ పాశం భాస్కర్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ నర్ల నర్సింగ్ రావు పడాల శ్రీనివాస్ బొట్టు అబ్బయ్య భువనగిరి పట్టణ అధ్యక్షులు ఉమా శంకర్ రావు ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ తిరిగే శ్రీనివాస్ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు



## సంస్థాన్ స్నేహ యూత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

యాదాద్రి వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపూర్. ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల 95 బి 96 బ్యాచ్ విద్యార్థులు సంస్థాన్ స్నేహ యూత్ సంఘం అధ్యక్షులు ఎండి హజార్ అధ్యక్షతన సంస్థాన్ స్నేహ యూత్ నూతన సంవత్సర క్యాలెండర్ నీ తమ మిత్రుడు ఎస్ ఎస్ సి 95 96 బ్యాచ్ పూర్వ విద్యార్థి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేతుల మీదుగా క్యాలెండర్ నీ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాసమల్ల గణేష్ కొండూరి భాస్కర్ ఎండి హజార్ పాల్గొన్నారు

## స్వరాష్ట్రంలో దేవాలయాలకు మహర్దశ వచ్చింది

### బిఆర్ఎస్ నేత రాసమల్ల గణేష్ గురుస్వామి



యాదాద్రి వార్తమిర్రర్ : ఉమ్మడి పాలనలో తీవ్ర నిరాదరణకు గురైన తెలంగాణలోని దేవాలయాలు స్వరాష్ట్రంలో దేవాలయాలకు మహర్దశ వచ్చింది స్వతహాగా ఆధ్యాత్మికపరుడైన ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర దేవాదాయ శాఖ పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఆలయాలు కొత్త రూపురేఖలను సంతరించుకున్నాయని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా లోని యాదాద్రి ఆలయాన్ని అద్భుతంగా దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దేనిని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలను భద్రాద్రి కొమరెల్లి మల్లన్న సమ్మక్క సారక్క చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి ఇలా అనేక దేవాలయాలకు భారీగా నిధులు కేటాయిస్తూ ఆలయాలు అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్ అని అన్నారు బిఆర్ఎస్ నేత రాసమల్ల గణేష్ గురుస్వామి



## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 27 : కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మహా పడిపూజలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ , మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డ మీది పవన్,జెడ్పీటీసీ,ఎంపీపీ, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## అఖిలభారత ఆదివాక్త పరిషత్ 16వ నేషనల్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న తెలంగాణ ప్రతినిధి రాపర్తి వెంకటేష్ గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ : హర్యానాలో జరుగుతున్న అఖిలభారత ఆదివాక్త పరిషత్ 16వ నేషనల్ కాన్ఫరెన్స్ లో తెలంగాణ నుంచి పాల్గొన్న అడ్వకేట్ రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించాలని పేదలకు న్యాయం జరిగేలా నిరుపేదలకు న్యాయం అందుబాటులో ఉండాలని కార్యాచరణలో ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంతం ఆదివాక్త పరిషత్ అధ్యక్షులు కె ఎస్ మూర్తి జనరల్ సెక్రటరీ భరత్ తెలంగాణ ప్రతినిధులు కేవీ రామారావు మంగు లాల్ నాయక్ అరవింద్ కుమార్ పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ : రాష్ట్రంలో నెలకొన్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బీజేపీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు , ఎన్నికల సమయంలో సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు , లక్ష రూపాయల రుణ మాఫీ, రైతులకు ఉచితంగా ఎరువుల పంపిణీ, తప్పు తడకల దరణిని రద్దు చేయాలని, వ్యవసాయ పనిముట్లను రాయితీ పై పంపిణీ చెయ్యాలని బిజెపి పార్టీ డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు నూకల వెంకట్ నారాయణరెడ్డి పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు దాసోజు యాదగిరి ఆచారి, బిజెపి నల్లగొండ జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి, శనగోని రాములు ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీతారాములు, జిల్లా కార్యాలయ కార్యదర్శి పోతే పాక లింగస్వామి, సాదినేని శ్రీనివాసరావు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఐతరాజు సిద్దు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పాలకూరి ఏలేంద్ర గౌడ్, నాగం వర్షిత్ రెడ్డి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు కొండేటి సరిత, కన్మంత రెడ్డి, శ్రీదేవి రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు నెవర్స్ నీరజ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యం ముందుకు సాగుతున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : కొత్తపేట్ డివిజన్ పరిధిలో దాదాపు 2 కోట్ల12 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. న్యూ మారుతి నగర్ ఈస్ట్ నందు సుమారు 77 లక్షల రూపాయలతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ శంకుస్థాపన.కమర్షియల్ టాక్స్ కాలనీ నందు 55 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన..ప్రజయ్ నివాస్ ఫేస్–2 నందు 12 లక్షల వ్యయంతో యూ.జీ.డి. రీమోడలింగ్ పనులకు శంకుస్థాపన.న్యూ నాగోల్ కాలనీ నందు 17 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన ఎస్.ఎల్.ఎం.ఎస్ హాస్పిటల్ న్యూ నాగోల్ కాలనీ నందు 55 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన. స్నేహపురి కాలనీ నందు 52 లక్షల వ్యయంతో సీ.సీ.రోడ్డు రిస్టోరేషన్ పనులకు శంకుస్థాపన.చేశారు ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యం అని తెలిపారు. పనులు వెంటనే ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి సీనియర్ నాయకులు లింగాల నాగేశ్వరరావు ఆనంతుల రాజిరెడ్డి,డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ దేవిరెడ్డి శ్వేతా రెడ్డి మహేష్ రెడ్డి దీప్ లాల్ ఉదయ్ జోగు రాములు, శ్రీశైలం గౌడ్ జోగు నాగేష్ ఇటికల యాదగిరి వరుణ్ చంద్ర జంగీర్ బాబు గౌడ్ బట్టు



అంజయ్య గాలయ్య బాలాజీ విజయ రూప మాలతి శరీన్ రాజు జైపాల్ మరియు పలు కాలనీ అధ్యక్ష కార్యవర్గ సభ్యుల కార్యకర్తలు పార్టీ అభిమానుల మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రైతుబంధుతో అన్నదాతల కుటుంబాల్లో ఆనందం

### పట్నం నియోజకవర్గ రైతులకు 61.52 యాసంగి సాయం

### నేటి నుండి రైతుల ఖాతాల్లో పెట్టుబడి డబ్బులు జమ

### జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేబట్టిన రైతుబంధు పథకం ద్వారా అన్నదాతల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తొమ్మిదవ విడత రైతుబంధు పథకం డబ్బులు నేటి నుండి నేరుగా రైతుల ఖాతాల్లో జరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగి కాలం పంట పెట్టుబడి కోసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన 55217 మంది రైతులకు 61.52 కోట్ల నిధులను కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేసినట్లు చెప్పారు. ఎకరా రైతులనుండి మొదలుకొని దశలవారిగా రైతుల ఖాతాలకు పెట్టుబడి సాయం జమకానున్నదని అన్నారు. గడిచిన ఎనిమిది విడతలలో నియోజకవర్గంలోని 56వేల రైతుకుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం 457.61 కోట్ల రూపాయల రైతుబంధు పంట పెట్టుబడి సాయం అందజేసిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా కేసీఆర్ అన్నంపెట్టి రైతన్నకు పంట పెట్టుబడి సాయం అందజేసి రైతుజనబాంధవుడిగా కర్షకుల గుండెల్లో చిరస్థానం సాధించాడని ఆయన ఆనందం వ్యక్తంచేశారు. కేంద్రంలోని కదిపి ప్రభుత్వం తెలంగాణను న్యాయబద్ధంగా రావలసిన నిధులను నిలిపివేసినా కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నదని చెప్పారు. ఈ యాసంగిలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 16925 మంది రైతులకు 17.48 కోట్లు, అబ్దుల్లాపూర్మెట్టు 9468 రైతులకు 8.19 కోట్లు, మంచాల 14865 రైతులకు 16.17 కోట్లు, యాచారం మండలం 14 5189 రైతులకు 19.68 కోట్లు పంటపెట్టుబడి సాయం బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. జిల్లా రైతుబంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, చీరాల రమేష్, కర్నాటి రమేష్ గౌడ్, కొత్త కిషన్ గౌడ్, ఎంపిపిలు కృపేష్, నర్మద,జెడ్పిటిసి జంగమ్మలు ఉన్నారు.

## కోరుట్ల మున్సిపల్ పట్టణాన్ని అదనపు కలెక్టర్ (LB) ఆకస్మికంగా సందర్శించారు



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 27 : మంద మకరంద ఐ ఎ యస్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కోరుట్ల మున్సిపాలిటీ ని మొట్టమొదటి సారిగా సందర్శించారు. అందులో భాగంగా ముఖ్యంగా శానిటేషన్ కు సంబందించి చెత్త సేకరణ మరియు తడి, పొడి చెత్త వేరుచేసే విధానాన్ని, మురికి కాలువలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది. అంతేకాకుండా మన కోరుట్ల పట్టణం లో నిర్మించిన డంపింగ్ యార్డ్ ను, డిఆర్ సీసీ సెంటర్ ను,కల్లూర్ రోడ్ గల ఇంటిగ్రేటెడ్ వెజ్ – నాన్ వెజ్ మార్కెట్ ను, నర్సరీ ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసినారు.అనంతరం మున్సిపల్ సిబ్బంది చే రివ్యూ మీటింగ్ నిర్వహించి మున్సిపల్ చేపట్టే పలు అభివృద్ధి పనుల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్రీ మంద మకరంద ఐ ఎ ఎస్, మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్, డిటిసిపి వివి శ్రీనివాస్, ఏ ఈ లక్ష్మి ,టీ పి ఎస్ రమ్య,మేనేజర్ శ్రీనివాస్,ఆర్ ఓ తిరుపతి,శానిటరీ ఇన్స్పెక్టర్ గజనంద్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు



# దళితబందు లబ్దిదారులు ఆదర్శంగా ఎదగాలి

### దశలవారీగా ప్రతి కుటుంబానికి ఆర్థికంగా చేయూత .. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28: దళితవర్గాల ఆర్థికసమానత్వం లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన దళితబందు పథకం ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా ఎదిగి నలుగురికి ఆదర్శంగా నిలబడాలని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. తులేకలాన్ గ్రామానికి చెందిన దళితబందు లబ్ధిదారు బోడ లక్ష్మికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణా రెడ్డి, ఎంపిపి కృపేష్ తో కలిసి ఎమ్మెల్యే ట్రాక్టర్ ను అందజేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రతి కుటుంబం ఎదిగే విధంగా ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తున్నదని చెప్పారు. కేసీఆర్ ఏ ప్రజాసంక్షేమ పథకాన్ని ప్రారంబించినా దాన్ని విమర్శించడం కొందరికి పరిపాటిగా మారిందని, వారు తమ పాలనలో ఎక్కడైనా ఇటువంటి పథకాన్ని అమలు చేసారేమో తరిచి చూసుకోవాలని ఆయన హితవు పలికారు. దళితబందు లబ్ధిదారులందరూ దళితులేనని వారిని పార్టీల వారిగా విభజించి చూడొద్దని విపక్షాల నేతలకు చురకలంటించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నవారు వీలైతే వారు నలుగురు దళితకుటుంబాలకు మేలు చేసే పథకాలు అమలు చేసే విదంగా కృషిచేయాలని సూచించారు. దళితుల తోపాటు ఆర్థికంగా వెనుకబడిన ప్రతికుటుంబానికి చేయూతనందించే విదంగా దశల వారిగా కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తామని చెప్పారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, సర్పంచ్ చిలుకల యాదగిరి, ఎంపిటిసి నాగమణి, భాస్కర్, సింగిల్ విండోవైస్ చైర్మెన్ సామ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం ఆదృష్టుడు జెర్కోని రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి, మండల నాయకులు ఆయనేయులు, వీరయ్య, వెంకటేష్, బీరప్ప మహేందర్, బాష, జానిపాష, అశోక్, రాము తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న చిగిరింత నర్సింహారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు మండలం లోని ముచ్చర్ల జైత్వారం గ్రామాలలో నిర్వహించిన పడిపూజ మరియు ఇరుముళ్ల కార్యక్రమంలో పాల్గొన్న చిగిరింత నర్సింహ రెడ్డి. అయ్యప్పస్వామి కృపా కటాక్షలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి నియోజకవర్గ నాయకులు ద్యేప భాస్కర్ రెడ్డి ఏనుగు జంగారెడ్డి మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్ ఎస్సి సెల్ నాయకులు మధుసూదన్ రావు మైనార్టీ సెల్ నాయకులు అఫ్జల్ భేగ్ పాండురంగారెడ్డి బుక్క మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ నర్సింహ యుగేందర్ గౌడ్ చేగురి మల్లేష్ ముటు రాజు బొడ్డాని సుధాకర్ బొడ్డని మల్లేష్, అశోక్ ఓర్సు వెంకటేశ్ కృష్ణ రెడ్డి కొండల్ రెడ్డి టేకుల సుధాకర్ రెడ్డి జి. యాదయ్య స్వాములు, గ్రామస్తులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సహాయం

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 27 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం, పట్టణ పరిధిలో సాయి మెకానిక్ సోమవారం మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5,000 రూపాయలను సమకూర్చగా మృతుని కుటుంభానికి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ కుటుంబానికి ఐక్యతబి ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని ఏమాత్రం అధైర్య చెందకూడదని భరోసా కల్పించారు కార్యక్రమం లో వార్డు సభ్యుడు ఎర్ర శ్రీను, ముదిగొండ రమేష్, శ్రీను, లాలు నాయక్, తిరుపతి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మత్స్యకారుల సదస్సులో పాల్గొన్న పి. సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ కందుకూర్ మండలంలో ముదిరాజ్ మత్స్యకారుల రంగారెడ్డి జిల్లా సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలోనూ చెరువులు కుంటలు ఉండేవని కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో మిషన్ కాకతీయ పథకం ద్వారా తీసుకున్న చర్యలతో నేడు వాటిలో జలకళ సంతరించుకుందన్నారు.చేపలు కావాలంటే గతంలో గోదావరి జిల్లాలకు పోవాల్సి వచ్చేదని నేడు ప్రతి ఏటా వదులుతున్న చేపలతో మృత్స సంపద పెరుగిందన్నారు.చేప పిల్లలకు మార్కెటింగ్ కోసం ఔట్ లెట్లు ఏర్పాటు చేసి ఆదాయం పెంచుకోవాటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెరువులలో మురికినీరు రాకుండా ప్రత్యేకంగా డ్రైనేజీ వర్షపు నీటి కోసం ట్రంక్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో కోహెడలో అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తున్న మార్కెట్లో ప్రత్యేకంగా ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.



## అయ్యప్పస్వామి కృపా కటాక్షలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి: చల్లా నర్సింహా రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు మండలం లోని ముచ్చర్ల జైత్వారం గ్రామాలలో నిర్వహించిన పడిపూజ మరియు ఇరుముళ్ల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి. అయ్యప్పస్వామి వారి కృపా కటాక్షలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఏనుగు జంగారెడ్డి చిగిరింత నర్సింహా రెడ్డి మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్ జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్ ఎస్ సీ సెల్ రాష్ట్ర నాయకులు బండి మధుసూదన్ రావ్ సీనియర్ నాయకులు బుక్క పాండురంగారెడ్డి బుక్క మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ నర్సింహ యుగేందర్ గౌడ్ చేగురి మల్లేష్,ఊటు రాజు, బుడ్డోని సుధాకర్, బుడ్డోని మల్లేష్, అశోక్ ఓర్సు వెంకటేశ్ కృష్ణ రెడ్డి కొండల్ రెడ్డి టేకుల సుధాకర్ రెడ్డి జి. యాదయ్య స్వాములు గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మేదరి మహేంద్ర సంఘ భవనానికి స్థలం వితరణ

### రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇందూరి శ్రీనివాస్



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 27: రంగారెడ్డి జిల్లా మేదరి మహేంద్ర సంఘం భవనం కోసం సుమారు 30 లక్షల రూపాయల విలువ చేసే 200 చదరపు గజాల స్థలాన్ని తండ్రి ఇందూరి శంకరయ్య పేరిట ఉచితంగా మెదరి సంఘానికి ఇవ్వడం జరిగిందని రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇందూరి శ్రీనివాస్ మంగళవారం ప్రకటించారు. బాలాపూర్ మండల మేదరి సంఘం ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధ్యతలు తీసుకున్న సభ్యులు సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని అన్నారు. వారికి జిల్లా కమిటీ నాయకుల తరపున కృతజ్ఞతలు తెలియ జేశారు. రంగారెడ్డి జిల్లా మేదరిసంఘం ఎన్నికకు హాజరై బాధ్యతలను ప్రకటించినందుకు కుల బంధువుల అందరి తరుపున ఇందూరి శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# మేడిపల్లి - తుర్కయంజాల్ వరకు ఫార్మాసిటీ బాధిత రైతుల పాదయాత్ర

### రైతులతో కలిసి మల్ రెడ్డి రంగారెడ్డి రెండు రోజుల పాదయాత్ర.. ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాలి

### ఆన్లైన్ పహానీలో రైతుల పేర్లు వెంటనే నమోదు చేయాలి.. బాధిత రైతులకు రైతు బంధు వెంటనే అమలు చేయాలి

### క్రాప్లోన్స్ వెంటనే అమలు చేయాలి.. నిషేధిత జాబితా లిస్టులో నుండి రైతుల భూములను బేషరతుగా తొలగించాలి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 27: ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం, బుధవారం రెండు రోజుల పాదయాత్రను యాచారం మండలం మేడిపల్లి నుండి తుర్కయంజాల్ రాజస్వ మండల కార్యాలయం (ఆర్డిఓ) వరకు కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర మంగళవారం ఆగపల్లి వరకు కొనసాగింది. పాదయాత్రలో భాగంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఫార్మసిటీ కి భూములు ఇస్తే వ్యవసాయపరంగా తీవ్రంగా నష్టపోయి కూలీలుగా మారిపోయి ఆహార ఉత్పత్తి కోల్పోయి తిండి కోసం ఇతరుల వనరులపై ఆధారపడి సొంత ఊరినుంచి వలస వెళ్లి పోవాల్సి వస్తుందని ఆయన ఆరోపించారు.భూమి కోల్పోని చుట్టు ప్రక్క గ్రామాల్లో, లోతట్టు ప్రాంతాల్లో భూమి మొత్తం కాలుష్య మయమై, పంటల్లో కూడా ఎక్కువగా కెమికల్ చేరడంతో పంటలు కలుషితమవుతాయన్నారు. పర్యావరణపరంగా ప్రాణవాయువు (ఆక్సిజన్) కలుషితమై పోయి పరిశ్రమల యొక్క పొగ గొట్టాల నుంచి దట్టమైన రసాయనిక పొగలు కక్కుతూ గాలి కాలుష్యం అయిపోతుంది. ఆ పొగలలో నుంచి చిన్న, చిన్న రసాయనిక వ్యర్థాలు గాలిలో కలిసిపోయి, గాలిలో ఆక్సిజన్ శాతం తక్కువ అయిపోయి ఊపిరి పీల్చుకోవడానికి అక్కడ ఉన్న మానవాళికి, జీవ, జంతువులకు కష్టమవుతుంది నీరు కాలుష్యం, భూగర్భజలం కలుషితం అయి ఉన్న కాలువలు, కుంటలు, చెరువులు, రిజర్వాయర్లు కలుషితమవుతాయన్నారు.తద్వారా అక్కడున్న లోతట్టు ప్రాంతాలు, క్యాచ్మెంట్ ఏరియా, మొత్తం ప్రాంతం అంత కూడా కలుషితమై పోతుంది. దాన్ని మళ్ళీ తిరిగి యథా స్థితికి తీసుకురావడానికి ఏ టెక్నాలజీ వల్ల కూడా సాధ్యపడదు. నేల(మట్టి, మన్ను) కాలుష్యం అవుతుంది. ఔషధ కంపెనీల డ్రైనేజీ పైపుల ద్వారా బయటికి వచ్చే ప్రమాదకరమైనటువంటి రసాయనిక వ్యర్థాలు డ్రైనేజి మురుగు నీటితో నేల పూర్తిగా కాలుష్యమై పనికిరాకుండా పోతుంది. నల్లటి నీటితో నేల మొత్తము సేద్యానికి పనికిరాకుండా పోతుంది. దుర్గంధం కూడా ఆ మట్టి నుంచి వస్తుంది. తద్వారా నేల సహజ గుణాన్ని కోల్పోయి పనికిరాకుండా సాంఘికమైన ప్రభావాలు, దుష్పరిణామాల వల్ల, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి మొత్తం కోల్పోతాము. ఆర్థికంగా ఎంతో నష్టపోయి ఎప్పటికి కంపెనీల వాళ్లతో గొడవ



పడాల్సి వస్తుంది. కేసులు అంటూ, పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఒక్కొక్కసారి న్యాయం డబ్బు చేతిలో ఉంటుంది. కాబట్టి మనము ఓడిపోవచ్చు. దానివల్ల కుంగిపోవాల్సి వస్తుంది. చుట్టూ ఉన్నటువంటి ప్రాంతంలోని మనుషుల కణాల్లో, జన్యువుల్లో మార్పు జరిగి జన్య సంబంధమైనటువంటి రోగాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఇక్కడ ఉన్నటువంటి పిల్లలకు పెళ్లిళ్లు కావని ఆయన అన్నారు. భయంకరమైనటువంటి రసాయన వ్యర్థాల వల్ల గాలి, నీరు, నేల కలుషితమై ఊపిరితిత్తుల జబ్బులు, చర్మవ్యాధులు, మూత్రకోశ వ్యాధులు, మానసికం వ్యాధులు, బిపిలో తేడాలు, క్యాన్సర్ వంటి వ్యాధులతో ఎప్పటికి ఆస్పత్రులు చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇవి కాకుండా ఇంకా అనేక సమస్యలు ఏర్పడి అందులో నష్టపోవాల్సి వస్తుంది కాబట్టి ఈ పరిశ్రమలు రాకుండా చూడాల్సిన బాధ్యత, కర్తవ్యం మనందరిదని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం తుర్కయంజల్ ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఆందోళన నిర్వహించాలని రైతులకు పిలుపునిచ్చారు.




## ఇందిరా పార్క్ వద్ద యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో సమరదీక్ష

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : పోలీస్ రిక్రూట్మెంట్ లో రాష్ట్ర సర్కార్ కుట్రకు పాల్పడుతూ నిరుద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నదని ఎస్సై కానిస్టేబుల్ ఈవెంట్స్ లో కఠినంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ పోలీస్ నియామకాలకు సంబంధించి దేహదారుడ్య పరీక్షల్లోని లోపాలు అవకతవకలను వెంటనే సవరించాలని ఇందిరా పార్క్ వద్ద యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహించిన సమరదీక్షకు మద్దతుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మహేశ్వరం నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు దీక్ష లో పాల్గొనడం జరిగింది.



## బి.బి.ఎస్. శర్మ మరణం చాలా బాధాకరం

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : దేవరకొండ కు చెందిన బి. బి. ఎస్. శర్మ మంగళ వారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న బాలు నాయక్ వారి ఇంటికి వెళ్లి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది వారి వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ వాడిత్య దేవేందర్ నాయక్,డీసీసీ కార్యదర్శి కరుణాకర్, నేరేడుగొమ్ము మండల పార్టీ కార్య నిర్వాహ అధ్యక్షులు పాపా నాయక్, భానుచందర్, యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ శర్మ,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో 'కల్యాణ'కాంతులు

### కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఆసరా

### రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్ .. గర్భిణీ స్త్రీలకు న్యూట్రీషన్ కిట్ : దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలుచేస్తోందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలానికి చెందిన 78మందికి రూ.78లక్షలు,కొండమల్లెపల్లి మండలానికి చెందిన 68మందికి రూ.68లక్షల చెక్కులను,చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గర్భిణీ స్త్రీలకు న్యూట్రీషన్ కిట్ అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవే శపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని ఆయన అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని చెప్పారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని...కేవలం టీఆర్ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పతుల్లో ప్రసవం, కేసీఆర్ కిట్ మొదలుకొని ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,జడ్పీటీసీ పసునూరి సరస్వతి,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దాస్రు,నేనావత్ శ్రీను,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, నేనావత్ రాంబాబు,వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్,ఇలియస్,రమావత్ బీమ్ సింగ్,లాలు నాయక్,రాములు,అంజి,వాడిత్య డిప్ల,భద్రు,సక్కు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అమలు అవుతున్న అత్యుత్తమమైన పథకాలలో ఒకటి రైతుబందు పథకం



రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : రైతులకు ఈరోజు నుంచే ఖాతాల్లో రైతుబంధు డబ్బుల జమ కెసిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతోందని బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.సాగు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల ఆశ్రయించే అవసరం లేకుండా ప్రభుత్వమే నేరుగా పెట్టుబడి సాయం రైతులు ఖాతాలో జమచేసే అత్యుత్తమ,అద్భుతమైన పథకమే రైతుబందు పథకం.వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించి రైతుల నికరాదాయం పెంచే దిశగా వ్యవసాయం ఒక లాభసాటి జీవన విధానంగా మార్చే దిశగా కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగానే వ్యవసాయం నీటి పారుదల రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.పల్లెల్లో యాసింగి సీజన్ సాగు పనులు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో పదో విడత రైతుబంధు డిసెంబరు 28 నేటి నుండి డబ్బులను రైతుల కాతాలలో జమ చేయనున్నది.రైతుబంధు పథకం క్రింద ఈసారి రూ. 7,600 కోట్లను రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనున్నది.మొదట తక్కువ భూమి ఉన్న రైతులకు రైతు బంధు డబ్బులను ఆతర్వాత ఎక్కువ భూమి ఉన్న రైతుల అకౌంట్లలో రైతు బంధు సాయాన్ని అందించనున్నది అని అన్నారు. సంక్రాంతి కల్లా రైతులందరి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయి. 2018 వానకాలం సీజన్ నుంచి కేసీఆర్ సర్కార్ రైతుబంధు పథకాన్ని అమలు చేస్తోంది. ప్రతి ఏటా రెండు సీజన్ల చొప్పున.. ఇప్పటివరకు 9 సీజన్లలో రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడిసాయం అందించారు. వానకాలం సీజన్లో మొత్తం 68.94 లక్షలు మందికి రైతు బంధు అందింది. 1.53 కోట్ల ఎకరాల భూమికి రూ.7,654.43 కోట్లు డబ్బును ఇచ్చారు. రైతు బంధు పథకం కింద రాష్ట్ర రైతులకు ఇప్పటి వరకు రూ. 58,102 కోట్ల సాయం అందించారు.జూన్ నుంచి ఇప్పటి వరకు ఎవరైనా కొత్తగా భూమిని కొన్నా వారసత్వ భూమిని తన పేరు మీద నమోదు చేయించుకున్నా వారికి కూడా రైతు బంధు డబ్బులు అందజేస్తారు.రైతు సంక్షేమ ప?థకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, రైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ రైతుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని పాండురంగా రెడ్డి అన్నారు.

# మిర్యాలగూడ లో పలు మన ఊరు మనబడి పాఠశాలల భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మానస పుత్రిక మన ఊరు మన బడి పథకం కింద మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని 11 వ వార్డు నందిపహాడ్- ప్రాథమిక పాఠశాలలో 70 లక్షల 74 వేల 678 రూపాయలతో మరియు 36 వ వార్డు మెయిన్ బజార్ - ప్రాథమికోన్నత పాఠశాల గాంధీ పార్క్ లో 1 కోటి 88 లక్షల 39 వేల 598 రూపాయలతో అదేవిదముగా 34 వ వార్డు గాంధీనగర్ - జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్లో 1 కోటి 46 లక్షల 90 వేల 747 రూపాయల వ్యయంతో నిర్మాణ పనులకు తెలంగాణ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారితో కలిసి స్థానిక శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధముగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక పాటశాలల రూపురేఖలు మార్చబోతున్నారని తెలిపారు. మొదటి దఫా కింద నియోజక వర్గములో 70 పాటశాలలు పునరుద్ధరించటానికి 40 కోట్ల 68 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని మిగతా పాటశాలలు కూడా రెండవ దఫాలో చేర్చి వాటిని కుడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మన ఊరు/మన బడి- మన బస్తీ / మన బడి పథకం కింద ప్రతి పాఠశాల లో నిరంతరం నీరు, మరుగుదొడ్లు, విద్యుత్, మంచినీరు, ఫర్నీచర్, ప్రహరీ గోడలు, వంట గది, అదనపు గదుల మరమ్మతులు, డిజిటల్ తరగతులు వంటి అన్ని సదుపాయాలు కల్పిండమే కాకుండా ఆధునిక వసతులు ఉండేలా చూసి పాత భవనాలను అధునికరిస్తారని MLA తెలిపారు. నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి , ఎంపీపీ నూకల సరళ హనుమంతు రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ చిట్టిబాబు, బి ఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కర్నే ఇందిరా గోవింద్ రెడ్డి, ఉబ్బపల్లి వెంకమ్మ సోములు, అన్నభీమోజు నాగార్జున చారి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా,



మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, పాలరాపు సత్యనారాయణ, మన్నెం లింగా రెడ్డి, ఉబ్బపల్లి మధుసూదన్ రావు, సాధినేని శ్రీనివాస రావు,మాలోతు రవీందర్, వీరా రెడ్డి, , వంశీ, సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్రీహరి, మండల విద్యాశాఖ అధికారి మాలోతు బాలాజీ నాయక్, పంచాయతి రాజ్ శాఖ డి ఈ ముత్తవరపు వెంకటేశ్వర రావు, ఏఈఈ చిల్లంచర్ల ఆదినారాయణ, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ డివిజన్ ఫోటోగ్రాఫర్స్,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్.వి.టి.కి ఘనంగా సత్కారం



దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారికి జాతీయ అవార్డు రావడం పురస్కరించుకొని స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు దేవరకొండ డివిజన్ ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి సలీం, స్టేట్ కార్యదర్శి జయ రాములు,జిల్లా కోశాధికారి సంజీవ, సభ్యులతో కలిసి అధ్యక్షుడు ఎన్ వి టి ని ఘనంగా సత్కరించారు..అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు, క్రీడాకారులకు కళాకారులకు ప్రోత్సాహం,ముఖ్యంగా కరోనా సమయంలో లో వారు చేసిన సేవలు, అద్భుతం. మా యొక్క ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారం కూడా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ మెంబర్స్ గా జాయిన్ కావడం చాలా సంతోషకరంగా ఉందని, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి ఈ అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందని,ముందు ముందు మేమందరం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేసే కార్యక్రమాలకు ముందుంటామని మరొకసారి ఈ అవార్డు రావడం పట్ల దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాం.అధ్యక్షుడు ఎన్.వి.టి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారికి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని సమాజ సేవలో అందరు ముందు ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో, సంజీవ, రాము, సందీప్, కానుపుల అంజి, నరేష్, పులిజాల భాస్కర్, ఆర్య, శ్రీను, మన్దీప్, గోపాల్ ,చిన్న ,పౌల్ రాజ్, కిషన్, రమేష్, నాగరాజు, సుఖేందర్ , జగన్, అనిల్, సిద్ధూ, గణేష్ రాజు క్రీడాకారులు కళాకారులు ఫోటోగ్రాఫర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఇంటి పన్నులు తగ్గించాలని కాంగ్రెస్ నేతల నిరాహార దీక్ష

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంటి పన్నులు పైన మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి పెంచిన పన్నులను తగ్గించాలని కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేదల నడ్డి విరుస్తున్న సబితా ఇంద్రా రెడ్డి కి సవాల్ విసురుతున్న.. తక్షణమే మహేశ్వరం నియోజకవర్గం లో ప్రజలపై వేస్తున్న పన్నుల భారం పై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నా లేనిపక్షంలో సబితా ఇంద్రా రెడ్డి క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చల్ల నరసింహా రెడ్డి దీప భాస్కర్ రెడ్డి ఏనుగు జంగారెడ్డి సామెడి గోపాల్ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు పెద్దబావి వెంకటరెడ్డి నవారు మల్లారెడ్డి కీసర గోవర్ధన్ రెడ్డి రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు ధనరాజ్ గౌడ్ మధుసూదన్ రావు శివ గట్టు బాలకృష్ణ అరుణ మీర్పేట్ కార్పొరేటర్ మౌనిక శ్రీశైలం కవిత బాల్ రెడ్డి బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఎన్.ఎస్.యు.ఐ రంజిత్ దీక్షిత్ కౌశిక్ లోకేష్ అక్షిత్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుశ్రుత గ్రామీణ వైద్య సంఘం 16 మహాసభలను విజయవంతం చేయండి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి నల్లగొండ లో జిల్లా ఈనెల 30న జరిగే 16వ వార్షికోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు కాటేపల్లి వెంకటేశం గ్రామీణ వైద్యులకు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో మంగళవారం రోజున మహాసభలకు సంబంధించిన కరపత్రాలను



ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు తరబడి కనీస రోడ్డు సౌకర్యం లేని గ్రామీణ ప్రాంతాలు తండాల్లో 24 గంటలు పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సౌకర్యం కల్పిస్తున్న గ్రామీణ వైద్య సోదరులకు పెండింగ్లో ఉన్నటువంటి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి శ్రీనివాస రాజు,జిల్లా కార్యదర్శి నజీర్, శికిలమెట్ల వెంకటేశం,ఓగూటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని కర్కల్ పహాడ్ గ్రామానికి చెందిన గండికోట కోమలమ్మ చనిపోవడంతో ఈ విషయం గ్రామానికి చెందిన యువకులు రాజు,పురుషోత్తం ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ కి తెలియజేయడంతో వెంటనే స్పందించి మండలానికి చెందిన వగ్గు మహేష్ వారి కుటుంబానికి 3000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్కోటం.కృష్ణ, శ్రీను, మల్లేష్, శేఖర్, పాండు,శ్రీశైలం లు పాల్గొన్నారు

# ఉడికి ఉడకని పప్పు, అన్నంలో రాళ్లు, నీళ్ల కూరలతో భోజనం

## ఏబీవీపీ వారిపై డిఎన్ టి ప్రిన్సిపాల్ దురుసు ప్రవర్తన

దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : దేవరకొండ ఎబివిపి ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ డిఎన్ టి హాస్టల్ ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపీచంద్ ఆధ్వర్యంలో సందర్శించారు. డిఎన్ టి లో ప్రిన్సిపాల్ సుమ ఏబీవిపి ఆర్గనైజేషన్ వారిపై దురుసుగా ప్రవర్తించారని, అనుమతి లేనిదే లోపలికీ రావద్దని దురుసుగా మాట్లారని వారు తెలిపారు.. విద్యార్థుల సమస్యలుతెలుసుకోవడానకి భోజనాశాలకు వెళ్లి విద్యార్థులు భోజనం పురుగులతో కలిసిన అన్నం,నీళ్ల కూరలు,మరి అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. సుమారు 56 మంది విద్యార్థులకు అన్నంలో తరచుగా రాళ్ళు రావడం జరుగుతుంది అని విద్యార్థులు తెలియజేశారు. ఉడికి ఉడకని పప్పునీళ్లతో తయారు చేసిన చారు తిన లేని స్థితిలో




ఉన్నాయని తెలిపారు..అక్కడ ఉన్న టాయిలెట్స్ లో నుండి ఘోరంగా దుర్వాసన వెదజల్లుతుంది వారు తెలిపారు.. విద్యార్థుల పై దురుసుగా ప్రవర్తిచడం, ఈ సమస్యలు ఎక్కడ బయటకు పడతాయో అని భయంతో ఇక్కడ ప్రిన్సిపాల్ సుమ ప్రవర్తన దురుసుగా ఉంది అని వారు అన్నారు...విద్యార్థి ఆర్.గణేష్ ను లోపలికి రావడం కుదరదు అన్నారు.. ఇలాంటి వారి పై తక్షణమే చర్యలు తీసుకోవలని ఏబివిపి డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమం లో కార్యకర్తలు కొమ్మనమోని. శివ, నల్లగాసు ఆంజనేయులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.





## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ పురోహితుడు బిబిఎస్ శర్మ మృతి చాలా బాధాకరం కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితుడు బిబిఎస్ శర్మ మంగళవారం ఉదయం మరణించిన విషయం తెలుసుకున్నా టిపిసిసి నాయకులు కేతావత్ భీల్యా నాయక్ దేవరకొండ వారి స్వగృహంలో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా దేవరకొండ పట్టణం లొ పురోహితుడుగా పనిచేశారని అందరికీ సుపరిచితుడని వారి సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో హరి నాయక్, మోతిలాల్, మహేందర్, జైపాల్ నాయక్, నాగార్జున,జీవన్,సీతా,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నాచారం,వార్త మిర్రర్,డిసెంబర్27:అనుభవజ్ఞులు (సీనియర్ సిటిజన్స్)సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి అన్నారు.మంగళవారం మల్లాపూర్ ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్లో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పది డివిజన్లో సీనియర్ సిటిజెన్ల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, ట్రేసా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.గౌతమ్ కుమార్, ఆసరా రాష్ట్ర నాయకులు జి.నాగేశ్వర్ రావు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు జర్నలిస్ట్ తోకల మల్కయ్య,2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లాపూర్ వయోవృద్ధుల సంఘ భవన నిర్మానికి స్థలం ఉంటే తన నిధులతో భవనం నిర్మాణం చేయిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్లాపూర్ సంఘం అధ్యక్షుడు స్వామి,ప్రధాన కార్యదర్శి సాంబశివరావు,నాయకులు అమిదల సుదర్శన్,చేవూరి సుదర్శన్, రెడ్డి,సత్యనారాయణ,మూర్తి.కమిటీ సభ్యులు, వయోవృద్ధులు,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,గడ్డం రవికుమార్,గరిక సుధాకర్,కాటేపల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యువకులకు క్రికెట్ కిట్ కిట్టు పంపిణీ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 27 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన రామాంజనేయ యూత్ కు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి క్రికెట్ కిట్ అందజేశారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని, అదేవిధంగా క్రీడా కోటా కింద ఉద్యోగాలు కూడా పొందవచ్చునన్నారు. ప్రస్తుతం నగరాల్లోనే యువకులు క్రీడల్లో రాణిస్తున్నని వారి నైపుణ్యాన్ని వెలుగు చూపేందుకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కల్వకుర్తి ప్రాంతాల్లో కూడా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి గుర్తింపు పొందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, రామాంజనేయ యూత్ సభ్యులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



## సాయిరాంకాలనీలో రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు

ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్27:ఉప్పల్ డివిజన్ లోని సాయిరాం కాలనీలో 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్,డీ.ఈ నిఖిల్ రెడ్డి, జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, మేనేజర్ సత్యనారాయణ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గడ్డం రవికుమార్,గరిక సుధాకర్,ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్క సుధాకర్,నాయకులు, యాదగిరి రెడ్డి,వంశీ ముదిరాజ్ వేముల వెంకట్ రెడ్డి,గుర్రాల వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్,గౌరిగే ఐలేష్, సాయిరాం కాలనీ అధ్యక్షులు తుమ్మల రాజేందర్ రెడ్డి,వర్కాల మదన్ గౌడ్,దేవి రెడ్డి,యాదగిరి రెడ్డి,మిలట్రీ నర్సింహా రెడ్డి,కుంటల శ్రీనివాస్,కేమిడి సీను, పుససాయి, శ్వేత, రమాదేవి, లక్ష్మి, మణెమ్మ, వర్కాల మణెమ్మ,యాదమ్మ,అల్లా బాషా తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పైన ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి: కేతావత్ రమేష్ నాయక్



దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఈరోజు దేవరకొండ ఐబి బంగ్లా సమావేశంలో సమాచార హక్కు సాధన సమితి జిల్లా కోశాధికారి కేతవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం సామాన్య ప్రజల వజ్రాయుధం అని సమాచార హక్కు చట్టంపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం పై అవగాహనకలిగి వున్నప్పుడే ప్రభుత్వ కార్యాలయాలలో పనులు సులువుగా చేసుకోవచ్చు అన్నారు..ప్రభుత్వ కార్యలయాలలో పారదర్శకత జవాబు దారితనం సమాచార హక్కు చట్టం తోనే సాధ్యమన్నారు సహ చట్టం కార్యకర్త ప్రతి ఒక్క అంశం పైన అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు సహా చట్టం పైన అవగాహన కల్పించి చైతన్యం పర్చడంలో సైనికునిల పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు సాధన సమితి దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఎండి సిరాజ్, మండల అధ్యక్షులు సుభాష్ , సీత నాయక్, వెంకటేశ్వర్లు ,జలంధర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బిబిఎస్ శర్మ మృతి బాధాకరం

### దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : బిబిఎస్ శర్మ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రధాన అర్చకులు బిబిఎస్ శర్మ నివాసంలో మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు . ఆయన మాట్లాడుతూ..... గత నలభై సంవత్సరాలుగా బిబిఎస్ శర్మ పురోహితులుగా సమాజానికి చేసిన సేవను కొనియాడారు. దేవాలయానికి వచ్చే భక్తులకు శాంతిని, ప్రశాంతతను బోధిస్తూ అనేక మందిని భక్తి మార్గంలో నడిపించుటకు శర్మ గారు ఎంతో కృషి చేశారని అన్నారు. పవిత్రమైన వారి ఆత్మకు శాంతి కలగాలని, స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుకుంటు వారి కుంటుంబానికి సానుభూతిని తెలియజేశారు.ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ,రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తొలి దశ ఉద్యమకారుడు నర్సింగ్ రావు మృతి



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్27:కాప్రా డివిజన్ గాంధీ నగర్ కు చెందిన తొలి దశ ఉద్యమకారులు గుడ్డి నర్సింగ రావు(టైగర్) పరమపదించారు.తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన నర్సింగ్ రావు మరణించిన విషయం తెలుసుకున్న హైదరాబాద్ నగర మాజీ మేయర్ రామ్మోహన్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి, చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ లు నర్సింగరావు పార్థివ దేహానికి నివాళు లర్పించారు. ఉద్యమ సమయంలో నర్సింగ్ రావు తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రామ్మోహన్ బాధాతప్త హృదయాలతో ఆయనకి కడసారి వీడ్కోలు పలికారు.కుటుంబ సభ్యులను ఓదార్చి,ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కార్యకర్తలు,ఉద్యమ కారులు పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్ ప్రారంభం

భువనగిరి యాదాద్రి, వార్త మిర్రర్ : మహ్మదాబాద్ గ్రామంలో వాటర్ ప్లాంట్ పున:ప్రారంభించారు . నూతన వాటర్ ఏటీఎం మిషన్ కొరకు గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవితవిద్యాసాగర్ ఆద్వర్యంలో, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 100000/- రూపాయలు మంజూరు చేశారు . అదేవిధంగా ఎంపీటీసీ కవిత విద్యాసాగర్ ఉచితంగా ఫిల్టర్ వాటర్ పంపిణీ కి ముందుకొచ్చారు. ఈ రోజు ఫిల్టర్ ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారికి, ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, ఉపసర్పంచ్ మునగాల మాధురి సమరసింహారెడ్డి, వార్డు సభ్యులు నల్లభోతు చైతన్య, గ్రామ శాఖ అధ్యక్షులు పచ్చిపాల పాపయ్య, ఉపాధ్యక్షులు సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి, నాయకులు గూడూరు లక్ష్మారెడ్డి, మల్లేపల్లి భుజంగరెడ్డి, సప్పిడి లక్ష్మారెడ్డి, పచ్చిపాల పెద్ద పాపయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కళ కామేష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్ మరియు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలా..
# ఇందుకేనా మనం కొట్లాడి తెలంగాణ సాధించుకుంది

**తెలంగాణలో మాకు ప్రజలు అధికారము అప్పగిస్తే,**

**మా అధికారంలో దుక్కిదున్నేటోడికే ఎకరాకు 10 వేల రైతుబంధు**

**ఐదు ఎకరాల పైనున్న దొరల భూమిని ప్రభుత్వ పరం చేసి ప్రజలకు పంచుతాం**

**దుక్కిదున్నని దొరలకు రైతు బంధు రద్దు చేసి వారిపై టాక్సులు మోపుతాం**

**దాసు సురేష్ కన్వీనర్ బిసి రాజ్యాధికార సమితి**



హన్మకొండ వార్తమిర్రర్ : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపురం గ్రామంలో ఆర్థిక సమస్యలతో సోమవారం ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు గూడెం సదానందం అనే రైతు కుటుంబాన్ని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ పరామర్శించి మృతుడి చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించారు. రాష్ట్రంలో నేటికీ రైతు ఆత్మహత్యలేందని దాసు సురేశ్ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రశ్నించారు. 8 ఏళ్ల తెలంగాణ స్వయం పాలనలో నేటికీ రైతుల , నేతన్నల, నిరుద్యోగుల ఆత్మహత్యలు దేనికి సంకేతమని , ఇందుకేనా సబ్బండ వర్గాల ప్రజలు తెలంగాణ తెచ్చుకుంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే ఆత్మహత్యలు ఆగుతాయి అన్న కెసిఆర్ రైతు బీమా, నేతన్న బీమాతో చేతులుదులుపుకున్నాడన్నారు .రైతుల, నేతన్నల, నిరుద్యోగుల మరణాలను ప్రజలు ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నారన్నారు. ధరణితో అసలు సిసలైన కౌలు రైతుల బతుకులు అస్తవ్యస్తం అయ్యాయి అని దాసు సురేష్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.40 ఏళ్ల క్రితం ప్రాణం చేతబట్టుకొని ఊర్లో నుండి పారిపోయిన దొరలు నేడు ధరణిలో తిరిగి ప్రత్యక్షమయ్యారని మండి పడ్డారు..రాష్ట్రంలో కాయకష్టం చేసే వర్గాలను రాచిరంపాన పెడుతూ అన్ని విధాలుగా ఎదిగిన దొరలను మరింత ధనవంతులుగా చేయడానికే కేసీఆర్ ధరణి , రైతు భందులను అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలు ఎప్పుడో గమనించారు అని దాసు సురేష్ అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ రంగంలో, రైతు సంక్షేమం లో సమూల మార్పులు తెస్తామని దాసు సురేశ్ పేర్కొన్నారు..దుక్కి దున్నే వారికి మాత్రమే ఎకరాకు 10 వేల రైతుబంధు అందించి ఐదు ఎకరాల పైనున్న దొరల భూమిని ప్రభుత్వ పరం చేసి ప్రజలకు పంచుతామన్నారు.. బీసీ రాజ్యాధికార సమితి దుక్కి దున్నని దొరలకు రైతు బంధు రద్దు చేసి వారిపై టాక్సులు మోపుతుందని పేర్కొన్నారు.. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు సదానందం కుటుంబానికి వెంటనే భేషరతుగా 10 లక్షల దళిత బంధును అందజేసి 10వ తరగతి చదువుతున్న మృతుడి కుమారుడి విద్యాబ్యాసం పూర్తయ్యే వరకు ప్రభుత్వమే భాధ్యత వహించాలన్నారు.. సదానందం ఆత్మహత్యకు ప్రభుత్వం నైతిక భాధ్యత వహిస్తూ 50 లక్షల నష్ట పరిహారాన్ని బాధిత కుటుంభానికి అందజేయాలన్నారు.. దేశానికి అన్నం పెడుతూ మెజార్టీ వర్గాలకు ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ, చేనేత రంగాలను కెసిఆర్ గాలికొదిలేసి కేవలం తన రాజకీయ ప్రయోజనాలకోసమే బీఆర్ఎస్ పార్టీ అంటూ ప్రజలను మరలా మోసం చేయడానికి దేశ సంచారానికి సిద్దమయ్యాడన్నారు. బాధిత రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ప్రజలకు దాసు సురేష్ విజ్ఞప్తి చేశారు.. కీ శే గూడెం సదానందం అకౌంట్ నంబర్: 328302010574644 ఐఎఫ్ఎస్సి: యు బి ఐ ఎన్ 0532835 బ్రాంచ్: కమలాపూర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ అకౌంట్ కు విరివిగా ఆర్థిక సహాయాన్ని అందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు చాపర్తి కుమార్ గాడ్గే, యువ నాయకులు యార రాకేష్ , అభిగౌడ్ , లక్ష్మమ్మ , సుగుణమ్మ మరియు బాధితుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హన్మంతు వెంకటేష్ గౌడ్‌ను మున్సిపల్ చైర్మన్‌గా నియమించండి

### దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు ఆదేశాలు జారీ చేసిన కేటీఆర్



దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : దేవరకొండ మున్సిపల్ చైర్మన్ విషయంలో అధిష్టానం తీసుకున్న ఆలంపల్లి నరసింహ, హనుమంతు వెంకటేష్ గౌడ్ కాల పరిమితిలో చెరీ రెండున్నర సంవత్సరాల ఒప్పందానికి అనుగుణంగా ఒప్పందం అమలు పరిచే విషయమై మంగళ వారం నాడు దేవరకొండ శాసనసభ్యులు రవీంద్రకుమార్ పార్టీ పెద్దలు మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారకరామారావు వద్దకు పట్టణ పార్టీ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు, దేవరకొండ రెండున్నర సంవత్సరాల మున్సిపల్ చైర్మన్ ఆశవహుడు హన్మంతు వెంకటేష్ గౌడ్, దేవరకొండ పీ ఏ సీ ఏస్ చైర్మన్, బీఆర్ ఏస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పల్లా ప్రవీణ్ రెడ్డి ని వెంట తీసుకొని వెళ్లారు.ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఈ విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే కేటీఆర్ స్పందించి ఇది రాష్ట్ర పార్టీ తీసుకున్న నిర్ణయం వెంటనే అమలుపరచండి అని ఎమ్మెల్యే కి బాధ్యతలు అప్పగించారు.వెంకటేష్ గౌడ్ ఇప్పటికే 5 నెలలు సమయం గడిచి పోయి నందున త్వరగా అమలు చేయాలని కేటీఆర్ ని కోరగా తక్షణమే అమలు పరచవలసినదిగా దేవరకొండ శాసనసభ్యులు రవీంద్రకుమార్ కి సూచించారు.



## కరోనా డి ఎఫ్ 7 పట్ల నిర్లక్ష్యం వద్దు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బిజెపి నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ : కరోనా వైరస్ కొత్త వేరియంట్ బి ఎఫ్ 7 ప్రపంచవ్యాప్తంగా బల పడుతున్న నేపథ్యంలో ప్రజలు ఎవరికి వారే నియంత్రణ పాటించి అప్రమత్తంగా ఉండాలని కోరారు ఉప్పల లింగస్వామి రానున్న నూతన సంవత్సర వేడుకల్లో యువత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు కొత్త కరోనావేరియంట్ పై ప్రజలకు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అని అన్నారు బిజెపి నేత ఉప్పల లింగస్వామి



## కొమ్మినేని రాములు కుటుంబాన్ని పరామర్శించిన బీల్యా నాయక్

దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : దేవరకొండ యాదవ సంఘం నాయకుడు కొమ్మినేని రాములు యాదవ్ ఇటీవల మరణించారు.. వారి కుటుంబాన్ని మంగళవారం నాడు టిపిసిసి నాయకులు కేతావత్ బీల్యా నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.. దేవర కొండ యాదవ సంఘం కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. కొమ్మనేని రాములు యాదవ్ మృతి చాలా బాధాకరమైన వారు తెలిపారు.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారితోపాటు హరి నాయక్, మోతిలాల్,మహేందర్, జయపాల్ నాయక్, నాగార్జున, జీవన్ తదితరులు నివాళు లర్పించారు...



## ఢిల్లీలో పయనమైన ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్

దేవరకొండ డిసెంబర్ 27 వార్త మిర్రర్ : ఢిల్లీలో జరిగే ఆదివాసి జాతీయ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి బయలుదేరిన దేవరకొండ నియోజకవర్గ యువ నాయకులు,పీసీసీ సభ్యులు, ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ జగన్ లాల్ నాయక్ ,లంబాడి హక్కుల పోరాట సమితి చైర్మన్ బెల్లయ్య నాయక్ మంగళవారం నాడు హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో బయలుదేరారు.. ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి ఆదివాసీ జాతీయ ఎగ్జిక్యూటివ్ మీటింగ్లో ఆదివాసీల గురించి చర్చించే అవకాశం ఉందని తెలిపారు

# అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలి
# జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిఎస్పి ఏ.రాములు

### రేగొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి

రేగొండ : వార్త మిర్రర్ : అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఎస్పీ ఏ.రాములు అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా రేగొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పిఎస్ లో నిర్వహించే జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్ రికార్డులను పరిశీలించారు. ప్రజలకు సిబ్బంది అందిస్తున్న సేవలపై పోలీస్ స్టేషన్ నిర్వహణ సమస్యల గురించి, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ని అడిగారు. ఈ సందర్భంగా డిఎస్పి. ఏ. రాములు మాట్లాడుతూ. సిబ్బంది అందరూ నూతన సాంకేతిక పరిజ్ఞానంపై తప్పక అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, పాత నేరగాళ్లపై నిఘా పెట్టాలని, పోలీసులు ఎవరి వర్టికల్లో (విభాగం) వారు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, సిబ్బందికి సూచించారు. పోలీసులు తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, మహిళా భద్రత గురించి అవగాహన కల్పించాలని, బ్లూ కొల్ట్, పెట్రో కార్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణ తక్షణమే స్పందించి ,సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని బాధితుల సమస్యలను



సావధానంగా వినాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉండకుండా పనిచేయాలని, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కి డిఎస్పి గారు సూచించారు. ఈ పీఎస్ తనిఖీ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ ఈవెంట్స్ లో మృతి చెందిన అభ్యర్థులకు బీఎస్పీ పార్టీ నాయకులు క్రోవతులతో నివాళ్ళు అర్పించారు

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 27/12 : తెలకపల్లి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఈవెంట్స్ లో చనిపోయిన 3గురు అభ్యర్థులు 1లింగమల్ల మహేష్ లాంగ్ జంపులో గుండెపోటుతో మరణించాడు 2 బనవత్ రాజేందర్ ఈవెంట్లో అస్వస్థతకు గురై మరణించాడు 3 ముడుగుల సంతోష్ కుప్పకూలి మరణించాడు మరణించిన అభ్యర్థులకు మండల బీఎస్పీ నాయకులు కొవ్వతులతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలకపల్లి బీఎస్పీ మండల అధ్యక్షుడు రెడ్డపాకల శివశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిరుద్యోగులకు ఉద్యోగల ఆశ చూపుతూ కఠిన నిబంధనలు పెట్టి వారి జీవితాలతో ఆటలాడుతుందన్నారు, పోలీస్ ఈవెంట్లో ముగ్గురు అభ్యర్థులు మరణించడం బాధాకరమని అన్నారు, అలాగే లాంగ్ జంప్ దూరాన్ని 4మీటర్స్ నుంచి 3.8మీటర్స్ కు తగ్గించాలని డిమాండ్ చేశారుతదనంతరం చనిపోయిన ముగ్గురు కానిస్టేబుల్ అభ్యర్థులకు రెండు నిమిషం మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో తెలకపల్లి టౌన్ అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజేష్,ఉపాధ్యక్షులు సందీప్, సీనియర్ బీఎస్పీ నాయకులు లింగయ్య, వెంకటయ్య,శివ,సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వీవర్ సర్వీస్ సెంటర్ లో కేంద్ర చేనేత శాఖ మంత్రిని కలిసిన టైం అండ్ డై అధ్యక్షులు తడక రమేష్



హైదరాబాద్ వార్త మిర్రర్ : హైదరాబాదులోని వీవర్ సర్వీస్ సెంటర్ లో కేంద్ర చేనేత శాఖ మంత్రి ని కలిసి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిన టై ఎండ్ డై అధ్యక్షులు తడక రమేష్. ఇక్కత్ చీరలకు మరియు నకిలీ ప్రింటింగ్ చీరలకు ఉన్న వ్యత్యాసాన్ని కేంద్రమంత్రికి రమేష్ వివరించారు. నకిలీ ప్రింటెడ్ చీరలు తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇక్కత్ చేనేత రంగాన్ని కాపాడాలని మంత్రిని కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి కూడా సానుకూలంగా స్పందించారని రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, గజం అంజయ్య, గజం గోవర్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తున్న రాష్ట ప్రభుత్వం



పరకాల : వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరిం చాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు టాయిలెట్స్ బాత్రూమ్స్ అన్నం తిన్న తర్వాత కనీసం వాటర్ లేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజులు తీసుకుంటున్న పాఠశాలలపై అధికారులు చూసి చూడనట్టుగా ఉంటున్నారు అదేవిధంగా ప్రైమరీ స్కూల్లో టీచర్స్ లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని కళ్యాణ్ అన్నారు.



## విద్యాశాఖ మంత్రి ఇలాకలో మరో విద్యార్థి ఆత్మహత్య

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపాలిటీ నాధర్ గుల్ లో వున్న చేవెళ్ల ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థి ఆత్మహత్య ఘటన విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శించకుండా బాలాపూర్ చౌరస్తాలో రెడ్ బకెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి విద్యార్థుల సమస్యలపై ధ్యాస లేదు కానీ అంగు ఆర్భాటాలకు మాత్రం కొదవలేదు మంత్రి కి మహేశ్వరం నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మండిపడారు ఆమన్ గల్ మండలం నుచుకుంట తండా కు చెందిన నేనవత్ జీవన్(15) బడంగ్ పేట్ మున్సిపాలిటీ నాధర్ గుల్ లో వున్న చేవెళ్లకు చెందిన ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లో వుంటు పదవ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి ఈ రోజు ఉదయం చూసే వరకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తల్లి దండ్రులకు చెప్పకుండానే మృతదేహాన్ని అక్కడినుండి తరలించడంపై వారు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ పోలీసుల తీరుపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ల కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

## మున్సిపల్ చైర్మన్, కమీషనర్ల తీరుపై ఆగ్రహం

మేడ్చల్,డిసెంబర్27 : మేడ్చెల్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, కమీషనర్ వ్యవహారశైలి పై అధికార పార్టీ కౌన్సిలర్లు నిరసనకు దిగారు. నల్ల కండవాలు వేసుకొని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆందోళన చేపట్టారు. కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మున్సిపల్ ఆవరణలో బైఠాయించిన 16 మంది బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు చైర్ పర్సన్?కు హటావో, మేడ్చల్?కు బచావో అంటూ నినాదాలు చేశారు. అవినీతి పాలన తమకు వద్దంటూ నిరసన తెలియజేశారు. అభివృద్ధి పనులకు తమ వార్డులు నోచుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చిన రెవెన్యూను పక్క దోవ పట్టిస్తున్న మేడ్చల్ చైర్ పర్సన్, కమీషనర్ ను సస్పెండ్ చేయాలన్నారు.

# బిలియనీర్ల మ్యూజికల్ చైర్స్.. అనూహ్యంగా టాప్-5లోకి అదానీ



ప్రపంచవ్యాప్తంగా విశ్వమారి ఉధృత రూపం ప్రదర్శించినప్పుడు 2020,2021ల్లో భారీగా పెరిగిన కుబేరుల సంపద.. ఈ ఏడాది తద్భిన్నంగా తగ్గిపోతున్నది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం దరిమిలా అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి వల్ల టాప్ బిలియనీర్ల వ్యక్తిగత సంపద కొడిగట్టుకుపోయింది. స్టాక్స్ భారీ పతనం కావడంతో అపర కుబేరుల సంపదలోనూ భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. కొందరు టాప్-10 నుంచి నిష్క్రమిస్తే, మరికొందరు టాప్-10లోకి వచ్చేశారు.ఈ ఏడాది ముగిసే సరికి దాదాపుగా కుబేరుల వ్యక్తిగత టాప్-5 బిలియనీర్ల జాబితాలో బెర్నార్డ్ అర్నాల్ట్, ఎలన్‌మస్క్, గౌతం అదానీ, బిల్ గేట్స్, జెఫ్ బెజోస్ నిలిచారు. వీరిలో భారత్‌కు చెందిన అదానీ గ్రూప్ అధినేత గౌతం అదానీ మినహా మిగతా నలుగురి సంపద ఒకటి కాదు రెండు కాదు 262 బిలియన్ల డాలర్ల నికర సంపద ఆవిరైంది. గౌతం అదానీ వ్యక్తిగత సంపద 42 బిలియన్ డాలర్లు పెరిగి బ్లూంబర్గ్ బిలియనీర్ల ఇండెక్స్‌లో 11 స్థానాలు పైపైకి దూసుకెళ్లింది.సరిగ్గా ఏడాది క్రితం టాప్-5 బిలియనీర్ల జాబితాలో టెస్లా కం ట్విట్టర్ అధినేత ఎలన్‌మస్క్, జెఫ్ బెజోస్, బెర్నార్డ్ అర్నాల్ట్, బిల్ గేట్స్, లారీ పేజ్ నిలిచారు. లగ్జరీ బ్రాండ్స్ టు ఇంటర్నెట్ బేస్డ్ ఎల్లో పేజెస్ సర్వీస్, మైనింగ్ నుంచి భూతాప నివారణకు దోహదపడే గ్రీన్ ఎనర్జీ తయారీ వరకు పలు రంగాల్లో సేవలందిస్తున్న లగ్జరీ గూడ్స్ సంస్థ ఎల్వీఎంహెచ్ అధినేత బెర్నార్డ్ అర్నాల్ట్.. ప్రపంచంలోనే అపర కుబేరుడిగా నిలిచారు. ఆయన వ్యక్తిగత సంపద 161 బిలియన్ డాలర్లు. గత ఏడాది కాలంలో ఆయన వ్యక్తిగత సంపద 10 బిలియన్ డాలర్లు కోల్పోయారు.అదానీ గ్రూప్ చైర్మన్ కం ఫౌండర్ గౌతం అదానీ ఈ ఏడాది డార్క్‌హార్స్‌లా టాప్-5 కుబేరుల క్లబ్‌లో అనూహ్యంగా చేరిపోయారు. గూగుల్ కో-ఫౌండర్ లారీపేజ్ స్థానాన్ని గౌతం అదానీ భర్తీ చేశారు. లారీ పేజ్ వ్యక్తిగత సంపద 45.8 బిలియన్ డాలర్లు హరించుకుపోవడంతో టాప్-5 జాబితా నుంచి తప్పుకున్నారు.సౌతాఫ్రికా సంతతికి చెందిన అమెరికన్ ఎలన్ మస్క్ విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఫౌండర్, స్పేస్ ఎక్స్ అధినేత ఇప్పుడు ఆయన వ్యక్తిగత సంపద 140 బిలియన్ డాలర్లు. గత అక్టోబర్ నెలాఖరులో ట్విట్టర్‌ను టేకోవర్ చేసిన ఎలన్‌మస్క్ సంపద 134 బిలియన్ డాలర్లు పతనమైంది. ట్విట్టర్ సీఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన ఎలన్‌మస్క్ తీసుకున్న నిర్ణయాలు.. ఆ సంస్థ భవితవ్యం ప్రశ్నార్థకం అయ్యేలా చేశాయి.గుజరాతీ వ్యాపార వేత్త గౌతం అదానీ ప్రస్తుతం 120 బిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే మూడో అపర కుబేరుడిగా నిలిచారు. ఏడాది కాలంలో 42 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపద పెరిగింది. ఈ ఏడాది అపర కుబేరుల్లో వ్యక్తిగత సంపద పెంచుకున్న ఏకైక వ్యక్తి గౌతం అదానీ. ఈ నెల 19 నాటికి ఏడు అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8.55 లక్షల కోట్లు జత కలిశాయి.అపరకుబేరుల్లో నాలుగో స్థానంలో ఉన్న అమెరికా వ్యాపారవేత్త బిల్‌గేట్స్ వ్యక్తిగత సంపద ఈ ఏడాది కాలంలో 28 బిలియన్ డాలర్లు ఆవిరైంది. మైక్రోసాఫ్ట్ కో-ఫౌండర్%ా% పేరొందిన దాతగా బిల్‌గేట్స్ వ్యక్తిగత సంపద 109 బిలియన్ డాలర్లు. ఈ-కామర్స్ జెయింట్ అమెజాన్ వ్యవస్థాపకుడు-అపర కుబేరుల్లో ఐదో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ వ్యక్తిగత సంపద 107 బిలియన్ డాలర్లు. ఏడాది కాలంలో ఆయన 90 బిలియన్ డాలర్ల సంపద కోల్పోయారు

# డిసెంబర్ 31 తర్వాత ఈ ఫోన్లలో వాట్సాప్ పనిచేయదు




ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫాం వాట్సాప్ ఏటా పలు మొబైల్ ఫోన్లకు సపోర్ట్‌ను తొలగించే క్రమంలో ఈ ఏడాది డిసెంబర్ 31 నుంచి 49 ఫోన్లలో సేవలను నిలిపివేస్తోంది. కొన్ని ఐఫోన్ మోడల్స్‌తో పాటు పలు ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ వాట్సాప్ పనిచేయదు. అయితే పాత, అవుట్‌డేటెడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై రన్ అయ్యే మొబైల్ ఫోన్‌లపైనే వాట్సాప్ పనిచేయకపోవడంతో యూజర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యాపిల్, శాంసంగ్, సహా పలు మొబైల్ ఫోన్లలో డిసెంబర్ 31 నుంచి వాట్సాప్ పనిచేయదని తొలుత గిజ్‌చైనా రిపోర్ట్ చేసింది.డిసెంబర్ 31 తర్వాత ఆయా ఫోన్ యూజర్లు వాట్సాప్ నుంచి న్యూ ఫీచర్లు, సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పాటు ఎలాంటి అప్‌డేట్స్ పొందరు. డిసెంబర్ 31 తర్వాత ఏయే ఫోన్లను వాట్సాప్ సపోర్ట్ చేయదో పరిశీలిస్తే..యాపిల్ ఐఫోన్ 5, యాపిల్ ఐఫోన్ 5సీ, అర్కోస్ 53 ప్లాటినం, గ్రాండ్ ఎస్ ఫ్లెక్స్ జడ్‌టీఈ, గ్రాండ్ ఎక్స్ క్వాడ్ వీ987 జడ్‌టీఈ, హెచ్‌టీసీ డిజైర్ 500, హువై అసెండ్ డి, హువై అసెండ్ డీ1, హువై అసెండ్ డీ2, హువై అసెండ్ జీ740, హువై అసెండ్ మేట్, హువై అసెండ్ పీ1,క్వాడ్ ఎక్స్ఎల్, లెనోవా ఏ820, ఎల్‌జీ ఎనాక్ట్, ఎల్‌జీ లుసిడ్ 2, ఎల్‌జీ ఆప్టిమస్ 4ఎక్స్ హెచ్‌డీ, ఎల్‌జీ ఆప్టిమస్ ఎఫ్3, ఎల్‌జీ ఆప్టిమస్ ఎఫ్3క్యూ, ఎల్‌జీ ఆప్టిమస్ ఎఫ్5, ఎల్‌జీ ఆప్టిమస్ ఎఫ్6, ఎల్‌జీ ఆప్టిమస్ ఎఫ్7, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్2 11, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్3 11, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్3 11 డ్యూయల్, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్4 11, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్4 11 డ్యూయల్, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్5, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్5 డ్యూయల్, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్5 11, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్7, ఎల్‌జీ ఆప్టిమస్ ఎల్7 11 డ్యూయల్, ఎల్‌జీ ఆప్టిమస్ నిట్రో హెచ్‌డీ, మెమో జడ్‌టీఈ వీ956, శాంసంగ్ గెలాక్సీ ఏస్2, శాంసంగ్ గెలాక్సీ కోర్,శాంసంగ్ గెలాక్సీ ఎస్2, శాంసంగ్ గెలాక్సీ ఎస్3 మిని, శాంసంగ్ గెలాక్సీ ట్రెండ్ 11, శాంసంగ్ గెలాక్సీ ట్రెండ్ లైట్, శాంసంగ్ గెలాక్సీ ఎక్స్‌కవర్ 2, సోనీ ఎక్స్‌పిరియ ఆర్క్ ఎస్, సోనీ ఎక్స్‌పిరియ మిరో, సోనీ ఎక్స్‌పిరియ నియో ఎల్, వికో సింక్ ఫైవ్, వికో డార్క్‌నైట్ జడ్‌టీ ఈ జాబితాలో ఉన్నాయి.

# అదానీ మాయ.. ఒక్క సంవత్సరంలో ట్విట్టర్ కొనేంత సంపాదించాడుగా



ఈ ఏడాదిలో ప్రపంచంలోనే అపర కుబేరులు దాదాపు రెండు లక్షల కోట్ల డాలర్ల సంపద కోల్పోయారు. కానీ, ఐదుగురు బిలియనీర్లు మాత్రం గతేడాది (2021)తో పోలిస్తే 93 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపద పెంచుకున్నారు. వారంతా ఆసియా ఖండం వారు.. వారిలో ఇద్దరు భారతీయులు.. టాప్-10లో అదానీ గ్రూప్ అధినేత గౌతం అదానీ.. రెండో వ్యక్తి రవి జైపూరియా. వీరితోపాటు మరో ఇద్దరు చైనీయులు, ఒక ఇండోనేషియా వ్యాపారవేత్త వ్యక్తిగత సంపద భారీగా పెరిగింది. 2022 ప్రారంభంతో పోలిస్తే గౌతం అదానీ వ్యక్తిగత సంపద 55.1 బిలియన్ డాలర్లు పెరిగింది.మన కరెన్సీలో రూ.4.56 లక్షల కోట్ల పై చిలుకు ( రూ.456765,50,05,000) పెరిగింది. అంటే అక్టోబర్ నెలాఖరులో టెస్లా సీఈవో ఎలన్ మస్క్.. 44 బిలియన్ డాలర్లకు సోషల్ మీడియా దిగ్గజం %--%ట్విట్టర్%--%ను టేకోవర్ చేశారు. కేవలం ఒక్క ఏడాదిలోనే గౌతం అదానీ.. ఒక ట్విట్టర్ కొనుగోలు చేయగల స్థాయిలో వ్యక్తిగత సంపద కూడబెట్టారు. గౌతం అదానీ సారథ్యంలోని అదానీ గ్రూప్ అనుబంధ సంస్థలు.. విద్యుత్ ఉత్పత్తి మొదలు సిమెంట్, రియాల్టీ నుంచి పలు రంగాల్లోకి విస్తరించాయి.ఫిబ్రవరి నుంచి డిసెంబర్ వరకు అదానీ ఎదుగుదల ఇలాగత ఫిబ్రవరి ప్రారంభంలో గౌతం అదానీ వ్యక్తిగత సంపద 90.1 బిలియన్ డాలర్లు (మన కరెన్సీలో రూ.746899,71,75,000.. అంటే రూ.7.46 లక్షల కోట్ల పై చిలుకు). ఫిబ్రవరిలో ఆసియాలోనే అతిపెద్ద, ప్రపంచంలోనూ పదో కుబేరుడిగా నిలిచారు. తీరా డిసెంబర్ వచ్చే సరికి అపర కుబేరుల్లో రెండో స్థానానికి దూసుకొచ్చారు. భారీగా వ్యక్తిగత సంపద 140 బిలియన్ డాలర్ల ( మన కరెన్సీలో రూ.11.60 లక్షల కోట్ల పై చిలుకు %--% రూ. 1160565,70,00,000)కు పెంచుకున్నారు. అంతే కాదు.. ఫుడ్ డిస్ట్రిబ్యూషన్, పోర్టులు, బొగ్గు, మీడియా సంస్థలను టేకోవర్ చేస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు అదానీ.శీతల పానీయాలతో రవి జైపూరియా పైపైకిఈ ఏడాదిలో వ్యక్తిగత సంపద పెంచుకున్న మరో బిలియనీర్ రవి జైపూరియా. ఆయన వ్యక్తిగత సంపద 9.3 బిలియన్ డాలర్లు. ఈ ఏడాదిలో 3.9 బిలియన్ డాలర్లు పెరిగింది. భారత్‌లోనే శీతల పానీయాలు, హెల్త్‌కేర్ తదితర సంస్థల కూటమి ఆర్జే కార్పొరేషన్ అధినేత. పెప్సీసోలో వరుణ్ బేవరేజస్ షేర్లు, వాటిపై మార్జిన్లు రెండింతలు పెరిగాయి. ఇతర జైపూరియా వెంచర్లలో దేవయానీ ఇంటర్నేషనల్ లిమిటెడ్ షేర్లు 12 శాతం వృద్ధి చెందాయి.ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో బొగ్గుకు గిరాకీఇండోనేషియాకు చెందిన బొగ్గు వ్యాపారవేత్త లౌటక్ క్వాంగ్ నికర వ్యక్తిగత సంపద 18.6 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది 16 బిలియన్ డాలర్లు పెంచుకున్నారు. ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి దిగడంతో బొగ్గుకు గిరాకీ పెరిగింది. లిస్టెడ్ కోల్ మైనింగ్ సంస్థ బయాన్ రీసోర్సెస్ షేర్ మూడు రెట్లు ఎక్కువైంది. ఇండోనేషియాలో గతేడాది 18వ కుబేరుడిగా ఉన్న లౌటక్.. ఇప్పుడు రెండో స్థానానికి ఎగబ్రాకారు.ఈ-కామర్స్ డిస్కౌంట్లు.. కస్టమర్లకు ఆకర్షణీయంఒకవైపు కరోనా మహమ్మారి.. ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నా హువాంగ్‌కు చెందిన డిస్కౌంట్ ఈ-కామర్స్ జెయింట్ కొలిన్ జెంగ్ హువాంగ్ వ్యక్తిగత సంపద 31.6 బిలియన్ డాలర్లు. ఈ ఏడాదిలో 11.1 బిలియన్ డాలర్లు వృద్ధి చెందింది. తక్కువ ధరలతో కస్టమర్లను ఆకర్షించడంతో మూడో త్రైమాసికం రెవెన్యూ 65 శాతం పెరిగింది. ఈ ఏడాది మొత్తంలో 35 శాతం షేర్ విలువ ఎక్కువైంది.చైనా హెర్బల్ ఔషధ యజమాని సంపద రెండింతలు కొవిడ్ మహమ్మారి ఆట కట్టించేందుకు రూపొందించిన హెర్బల్ ఔషధంతో యు విల్లింగ్ సారథ్యంలోని షెంజ్‌జెన్ లిస్టెడ్ (చైనా) షిజియాజువాంగ్ విల్లింగ్ ఫార్మాస్యూటికల్స్ షేర్ 61 శాతం పైపైకి దూసుకెళ్లింది. కంపెనీ సేల్స్‌లో 46 శాతం.. కరోనా చికిత్సకే ఉపయోగించినట్లు ఈ ఏడాది మధ్యలో స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో యూ విల్లింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన వ్యక్తిగత సంపద 6.8 బిలియన్ డాలర్లు. ఈ ఒక్క ఏడాదిలోనే 4.1 బిలియన్ డాలర్లు పెరిగింది.

# అడ్వెంట్ చేతికి సువెన్ ఫార్మా




హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సువెన్ ఫార్మాస్యూటికల్స్‌ను గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ అడ్వెంట్ ఇంటర్నేషనల్ చేజిక్కించుకుంటున్నది. సువెన్ ప్రమోటర్లయిన జాస్తి కుటుంబం నుంచి 50.1 శాతం మెజారిటీ వాటాను స్వంతం చేసుకుంటున్నట్టు అడ్వెంట్ సోమవారం ప్రకటించింది. ఈ డీల్ విలువ రూ. 6,312 కోట్లు ఉండవచ్చని అంచనా. కంపెనీలో ప్రధాన వాటాను కొన్న తర్వాత సెబీ టేకోవర్ నిబంధనల ప్రకారం పబ్లిక్ షేర్‌హోల్డర్ల నుంచి 26 శాతం వాటా కొనుగోలుకు ఓపెన్ ఆఫర్ జారీచేయనున్నట్టు పీఈ సంస్థ తెలిపింది.వాటా కొనుగోలుకు మరో అంతర్జాతీయ పీఈ ఫండ్ బ్లాక్‌స్టోన్ పోటీపడగా, అడ్వెంట్ ఆఫర్‌ను తమ డైరెక్టర్ల బోర్డు ఆమోదించినట్టు సువెన్ ఫార్మా స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. షేరుకు రూ.495 ధరతో 26 శాతం పబ్లిక్ వాటా కొనుగోలుకు అడ్వెంట్ ఓపెన్ ఆఫర్ జారీచేస్తుందని సువెన్ వెల్లడించింది. ఈ వార్త నేపథ్యంలో బీఎస్ఈలో సువెన్ ఫార్మా షేరు 5.22 శాతం క్షీణించి రూ.472.20 వద్ద ముగిసింది. తమ వ్యాపారంలో అడ్వెంట్ వ్యూహాత్మక ఇన్వెస్టరుగా ఉంటుందని సువెన్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు జాస్తి తెలిపారు. 'హెల్త్‌కేర్‌లో నైపుణ్యం, నిపుణులతో కూడిన గ్లోబల్ నెట్‌వర్క్ కలిగిన అడ్వెంట్ మాకు సరైన భాగస్వామి, సువెన్ ఫార్మా తదుపరి వృద్ధికి వారి నైపుణ్యం తోడ్పడుతుంది' అని జాస్తి చెప్పారు.సువెన్‌లో కొహెన్స్ లైఫ్‌సైన్సెస్ విలీనం టేకోవర్ పూర్తయిన తర్వాత అడ్వెంట్ తన పోర్ట్‌ఫోలియో కంపెనీ అయిన కొహెన్స్ లైఫ్‌సైన్సెస్‌ను సువెన్‌లో విలీనం చేయాలని యోచిస్తున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. తద్వారా కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్, మాన్యుఫాక్చరింగ్, ఏపీఐ, స్పెషాలిటీ కెమికల్స్ చైన్‌లో ప్రధాన కంపెనీగా వృద్ధి చేయాలన్నది అడ్వెంట్ లక్ష్యంగా చెపుతున్నారు. జాస్తి కుటుంబం సువెన్ ఫార్మాస్యూటికల్స్‌ను తన మాతృసంస్థ సువెన్ లైఫ్‌సైన్సెస్ నుంచి విభజించి 2020లో వేరుగా లిస్ట్ చేసింది. ఇందులో ప్రమోటర్లకు 60 శాతం వాటా ఉన్నది. తాజా విక్రయంతో ఈ కుటుంబం వాటా 9.9 శాతానికి పరిమితమవుతుంది.

# వీడియోకాన్ బాస్ ధూత్ అరెస్ట్



ఐసీఐసీఐ బ్యాంక్ లోన్ ఫ్రాడ్ కేసులో వీడియోకాన్ వ్యవస్థాపకుడు, సీఈవో వేణుగోపాల్ ధూత్‌ను సీబీఐ అదుపులోకి తీసుకుంది. సోమవారం ఉదయం కొద్ది సమయం పాటు ప్రశ్నించిన అనంతరం ధూత్‌ను అరెస్ట్ చేసినట్టు సీబీఐ అధికారులు తెలిపారు. గతవారమే అరెస్ట్ చేసిన ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లను రిమాండ్ విచారణ కోసం ప్రత్యేక కోర్టుకు హాజరుపర్చడానికి కొద్ది గంటల ముందే ధూత్‌ను సీబీఐ అదుపులోకి తీసుకుంది. ఈ ముగ్గురితో పాటు మరికొంతమంది అనుమానితులపై ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని దర్యాప్తు సంస్థ అధికారులు వెల్లడించారు.కొచ్చర్‌లు, ధూత్, దీపక్ కొచ్చర్ నిర్వహించే నుపవర్ రెన్యువబుల్స్ లిమిటెడ్, సుప్రీం ఎనర్జీ, వీడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్, వీడియోకాన్ ఇండస్ట్రీస్‌ను నిందితులుగా పేర్కొంటూ సీబీఐ ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. బ్యాంకింగ్ నియంత్రణల చట్టం, ఆర్బీఐ మార్గదర్శకాలు, బ్యాంక్ క్రెడిట్ పాలసీలను ఉల్లంఘిస్తూ వీడియోకాన్ గ్రూప్‌కు ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 3,250 కోట్ల రుణాన్ని మంజూరుచేసిందని సీబీఐ ఆరోపించింది. రుణ మంజూరీకి క్విడ్‌ప్రోకోగా ధూత్..సుప్రీమ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రూ.65 కోట్లు నుపవర్ రెన్యువబుల్స్‌లోకి 2010-2012 మధ్యకాలంలో నిధులు బదిలీ చేసినట్టు సీబీఐ వివరించింది. కాగా, చందాకొచ్చర్, దీపక్ కొచ్చర్, వేణుగోపాల్ ధూత్‌లను ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా డిసెంబర్ 28 వరకూ సీబీఐ కస్టడీకి రిమాండ్ చేసింది.



## బీఎస్ఎన్ఎల్ తెలంగాణ సీజీఎంగా శ్రీనివాస్

ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ తెలంగాణ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం)గా శ్రీనివాస్ చాగంటి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అబిడ్స్‌లోని దూర సంచార్ భవన్‌లో ఆయన ఈ బాధ్యతలను స్వీకరించారు.1987 ఐటీఎస్ బ్యాచ్‌కు చెందిన శ్రీనివాస్.. గత 34 ఏండ్లుగా వివిధ హోదాలలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఎస్ఎన్ఎల్ తెలంగాణ టెలికం సర్కిల్ సీజీఎంగా నియమితులయ్యారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్





ఈ ఏడాది మరో ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. దక్షిణాఫ్రికా జట్టు వన్డే స్పెషలిస్ట్ ఫర్హాన్ బెహర్‌డియెన్ మంగళవారం క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. '18 ఏళ్ల జర్నీ.. అన్ని ఫార్మాట్లలో 560 మ్యాచ్‌లు. వీటిలో జాతీయ జట్టు తరఫున 97 మ్యాచ్‌లు' అని ట్విట్టర్ వేదికగా ఫర్హాన్ తెలిపాడు. 2018 నవంబర్‌లో దక్షిణాఫ్రికా తరఫున ఇతను చివరి మ్యాచ్ ఆడాడు.జొహన్నెస్‌బర్గ్‌లో జన్మించిన ఇతను 2004లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ఆరంగ్రేటం చేశాడు. 125 మ్యాచుల్లో 7వేలకు పైగా పరుగులు సాధించాడు. అయితే.. జాతీయ జట్టులో చోటు కోసం ఎనిమిదేళ్లు నిరీక్షించాల్సి వచ్చింది. 2012 ఫర్హాన్ ఆల్‌రౌండర్‌గా జట్టులో చోటు సంపాదించాడు. మూడు టీ20 వరల్డ్ కప్‌లు (2012, 2014, 2016), 2015 వన్డే వరల్డ్ కప్‌లో ఆడాడు. 59 వన్డేలు, 38 టీ20లు ఆడిన ఫర్హాన్ వన్డేల్లో 1,074 రన్స్, పొట్టి క్రికెట్‌లో 518 రన్స్ స్కోర్ చేశాడు. 2017లో దక్షిణాఫ్రికా టీ20 టీమ్‌కు కెప్టెన్‌గా పనిచేశాడు. అయితే.. ఈ ఆల్‌రౌండర్ తన కెరీర్‌లో ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు.



## వరలో కినెటిక్ ఈ-లూనా

ఒకప్పటి తమ పాపులర్ మోపెడ్ లూనాను సరికొత్తగా మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నది కినెటిక్ గ్రూప్. ఈసారి ఎలక్ట్రిక్ మోడల్‌ను తీసుకురానున్నది. ఈ మేరకు కినెటిక్ ఇంజినీరింగ్ సోమవారం తెలియజేసింది.కినెటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ నుంచి త్వరలోనే ఎలక్ట్రిక్ లూనా వస్తుందని స్పష్టం చేసింది. ఇప్పటికే ఎలక్ట్రిక్ లూనా కోసం చాసిస్, మెయిన్ స్టాండ్, సైడ్ స్టాండ్, స్వింగ్ ఆర్మ్ వంటి ఇతర కీలక భాగాల తయారీని కినెటిక్ ఇంజినీరింగ్ లిమిటెడ్ మొదలుపెట్టింది కూడా. నెలకు 5వేల సెట్లు ఉత్పత్తి చేస్తున్నది.'ఈ-లూనా నేపథ్యంలో వచ్చే 2-3 ఏండ్లలో ఏటా రూ.30 కోట్లకుపైగా వ్యాపారం పెరుగుతుందని మేము అంచనా వేస్తున్నాం. విద్యుత్తు ఆధారిత (ఈవీ) వాహన పరిశ్రమలో కినెటిక్ వాటా కూడా పెరుగుతుందని భావిస్తున్నాం' అని కినెటిక్ ఇంజినీరింగ్ లిమిటెడ్ ఎండీ అజింక్య ఫిరోడియా ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త అవతారంలో లూనా చాలామందిని ఆకర్షించగలదన్న విశ్వాసాన్ని కనబర్చిన ఆయన గతంలో గరిష్ఠంగా రోజుకు 2వేలకుపైగా లూనాలను అమ్మినట్టు గుర్తుచేశారు. మార్కెట్‌లో 95 శాతం వాటా లూనాదేనన్నారు. ఇక 50 ఏండ్ల క్రితం లూనాను మార్కెట్‌లో విడుదల చేశామని, అప్పుడు ధర రూ.2,000లుగా ఉందని చెప్పారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్




ఈ ఏడాది మరో ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. దక్షిణాఫ్రికా జట్టు వన్డే స్పెషలిస్ట్ ఫర్హాన్ బెహర్‌డియెన్ మంగళవారం క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. '18 ఏళ్ల జర్నీ.. అన్ని ఫార్మాట్లలో 560 మ్యాచ్‌లు. వీటిలో జాతీయ జట్టు తరఫున 97 మ్యాచ్‌లు' అని ట్విట్టర్ వేదికగా ఫర్హాన్ తెలిపాడు. 2018 నవంబర్‌లో దక్షిణాఫ్రికా తరఫున ఇతను చివరి మ్యాచ్ ఆడాడు.వచ్చే ఏడాది స్వదేశంలో జరిగే మొదటి సిరీస్‌ని విజయంతో ప్రారంభించాలి అనుకుంటున్న భారత జట్టుకు షాకింగ్ న్యూస్. శ్రీలంకతో జరగనున్న టీ20 సిరీస్‌కు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ దూరం కానున్నాడు. తనకు బ్రేక్ కావాలని, శ్రీలంక టీ20 సిరీస్‌కు తనను ఎంపిక చేయవద్దనని కోహ్లీ బీసీసీఐని కోరినట్టు సమాచారం. దాంతో, అతని ప్లేస్‌లో యువ ఆటగాడిని జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అండర్ 19 వరల్డ్ కప్ కెప్టెన్ యశ్ ధూల్‌తో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో యశ్ ధూల్ తొలి టీ 20 మ్యాచ్ ఆడాడు. 131.52 స్ట్రైక్ రేటుతో 363 రన్స్ చేశాడు. దాంతో, పోయిన ఏడాది ఐపీఎల్ వేలంలో అతడిని ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది.హార్ధిక్ పాండ్యా కెప్టెన్సీలో భారత్, శ్రీలంకతో, 3 టీ20ల సిరీస్ ఆడనుంది. మొదటి మ్యాచ్ జనవరి 3వ తేదీన మొదలవుతుంది. టీ 20 వలర్డ్ కప్ తర్వాత జరిగిన న్యూజిలాండ్‌తో టీ 20 సిరీస్‌కు కోహ్లీ, కేఎల్ రాహుల్, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లకు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. టీ 20 వరల్డ్ కప్ ముందు ఫామ్ అందిపుచ్చుకున్న కోహ్లీ న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రాణించాడు. బంగ్లాతో జరిగిన మూడో వన్డేలో సెంచరీ కొట్టాడు. శ్రీలంకతో వన్డే, టెస్టు మ్యాచ్‌లకు అతను జట్టుతో కలిసే అవకాశం ఉంది.జొహన్నెస్‌బర్గ్‌లో జన్మించిన ఇతను 2004లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ఆరంగ్రేటం చేశాడు. 125 మ్యాచుల్లో 7వేలకు పైగా పరుగులు సాధించాడు. అయితే.. జాతీయ జట్టులో చోటు కోసం ఎనిమిదేళ్లు నిరీక్షించాల్సి వచ్చింది.



## బాక్సింగ్ డే టెస్టులో రికార్డులు బద్ధలు కొట్టిన వార్నర్.. సచిన్ టెండూల్కర్ రికార్డు సమం

బాక్సింగ్ డే రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ చెలరేగిపోయాడు. కెరీర్‌లో వందో టెస్టు ఆడుతున్న వార్నర్ ఈ మ్యాచ్‌లో 144 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఇది అతనికి టెస్టులు, వన్డేలు, టీ20ల్లో ఓపెనర్‌గా 45వ సెంచరీ. దాంతో, అతను అరుదైన మైలురాయి అందుకున్నాడు. భారత మాజీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును వార్నర్ సమం చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఓపెనర్‌గా అన్ని ఫార్మాట్లలో సచిన్ అత్యధిక శతకాలు కొట్టిన ఆటగాడిగా రికార్డు క్రియేట్ చేశాడు. సెంచరీ తర్వాత కూడా జోరు కొనసాగించిన వార్నర్ 254 బందుల్లో డబుల్ సెంచరీ బాదేశాడు. అయితే.. ఆ వెంటనే కాలి కండరాలు పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్‌గా పెవిలియన్ చేరాడు.వందో టెస్టులో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన వార్నర్ రికార్డులు బద్ధలు కొట్టాడు. దాదాపు మూడేళ్ల తర్వాత అతను సెంచరీ మార్క్ అందుకున్నాడు. అంతేకాదు ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ తర్వాత వందో టెస్టులోడబుల్ సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా వార్నర్ నిలిచాడు. అంతకుముందు వందో టెస్టులో శతకం బాదిన పదో ఆటగాడిగా అతను రికార్డు క్రియేట్ చేశాడు. టెస్టుల్లో 8వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు.




## వందో టెస్టులో.. వార్నర్ సెంచరీ

సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండవ టెస్టులో డేవిడ్ వార్నర్ సెంచరీ చేశాడు. కెరీర్‌లో వందో టెస్టు మ్యాచ్ ఆడుతున్న వార్నర్.. ఆ మ్యాచ్‌లో సెంచరీ చేయడం విశేషం. మూడేళ్ల నుంచి పరుగుల కొరతతో ఎదురీదుతున్న వార్నర్.. మెల్‌బోర్న్ గ్రౌండ్‌లో కదం తొక్కాడు. ఈ సెంచరీతో పాటు టెస్టుల్లో 8 వేల పరుగుల మార్క్‌ను వార్నర్ దాటేశాడు.వందో టెస్టులో సెంచరీ కొట్టిన పదవ ప్లేయర్‌గా వార్నర్ రికార్డు క్రియేట్ చేశాడు. గతంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ కూడా వందో టెస్టులో సెంచరీ చేశాడు. టెస్టుల్లో 8 వేల పరుగుల చేసిన ఎనిమిదో ఆసీస్ క్రికెటర్‌గా నిలిచాడతను. వార్నర్‌కు వ్యక్తిగతంగా టెస్టుల్లో ఇది 25వ సెంచరీ.ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్‌లో తాజా సమాచారం మేరకు 65 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 243 రన్స్ చేసింది. వార్నర్ 138, స్టీవ్ స్మిత్ 69 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

# దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్‌ను ఢీ కొట్టిన స్పైడర్ కెమెరా.. కిందపడిపోయిన అన్రిచ్




ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా పేసర్ అన్రిచ్ నోర్జేకు అనూహ్య సంఘటన ఎదురైంది. బ్రేక్ సమయంలో అతడిని వెనకాల నుంచి స్పైడర్ కెమెరా ఢీ కొట్టింది. బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్‌లో ఫీల్డింగ్ పొజిషన్‌కు అన్రిచ్ వెళ్తున్నాడు. వెనక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక స్పైడర్ కెమెరా అతడిని బలంగా ఢీ కొట్టింది. దాంతో, అతను ఒక్కసారిగా కిందపడిపోయాడు. ఊహించని పరిణామంతో షాక్ తిన్న అన్రిచ్ నేల మీద అలానే ఉండిపోయాడు. అతడు పడిపోడం చూసి దక్షిణాఫ్రికా ఆటగాళ్లు పరుగున వచ్చారు. ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా వచ్చి అన్రిచ్ పరిస్థితి తెలుసుకున్నాడు. అయితే.. అదృష్టవశాత్తు అతనికి పెద్దగా గాయాలు కాలేదు. స్పైడర్ కెమెరా అన్రిచ్‌ను ఢీ కొట్టిన వీడియోను ఒక యూజర్ ట్విట్టర్‌లో పెట్టాడు. ఇలాంటి కెమెరాలు ఉపయోగించకూడదని ఒక అభిమాని ట్వీట్ చేశాడు.మైదానంలో 360 డిగ్రీ వ్యూ కోసం స్పైడర్ కెమెరాలను ఉపయోగిస్తారు. ఇవి ఫీల్డర్ల మీద నుంచి వెళ్తూ సమాచారాన్ని చేరవేస్తాయి. మొదటి టెస్టులో దక్షిణాఫ్రికా ఘోరంగా ఓడిపోయింది. రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 189 రన్స్‌కే కుప్పకూలింది. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో3 వికెట్ల నష్టానికి 386 రన్స్ చేసింది. వార్నర్ డబుల్ సెంచరీతో చెలరేగాడు. అన్రిచ్ నోర్జే కీలకమైన స్టీవ్ స్మిత్ వికెట్ సాధించాడు.




## బాబర్ అజేయ సెంచరీ

సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైన పాకిస్థాన్.. న్యూజిలాండ్‌తో పోరులో చక్కటి ప్రదర్శన కనబర్చింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సోమవారం ప్రారంభమైన బాక్సింగ్ డే టెస్టులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 317 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్ (161 బ్యాటింగ్‌బీ 16 ఫోర్లు, ఒక సిక్సర్) అజేయ సెంచరీతో కదం తొక్క గా.. నాలుగేండ్ల తర్వా త టెస్టు జట్టులో చోటు దక్కించుకున్న సీనియర్ వికెట్ కీపర్ సర్ఫరాజ్ ఖాన్ (86) ఆకట్టుకున్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్, బ్రాస్‌వెల్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

# హార్దిక్ కెప్టెన్సీలో

## శ్రీలంకతో సిరీస్‌లకు జట్ల ఎంపిక



ముంబై: స్వదేశం వేదికగా శ్రీలంకతో జరిగే టీ20, వన్డే సిరీస్‌ల కోసం ఆల్‌ఇండియా సీనియర్ సెలెక్షన్ కమిటీ వేర్వేరు జట్లను ఎంపిక చేసింది. లంకతో పొట్టి సిరీస్ కోసం సీనియర్లు రోహిత్‌శర్మ, కోహ్లీ, కేఎల్ రాహుల్‌ను తప్పించిన సెలెక్షన్ కమిటీ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ అప్పగించింది. టీ20ల్లో తనదైన శైలిలో అదరగొడుతున్న సూర్యకుమార్ యాదవ్ వైస్ కెప్టెన్‌గా ఎంపికకాగా, శివమ్ మావి, ముకేశ్ కుమార్‌కు తొలిసారి జట్టులో చోటు దక్కింది. గాయం నుంచి కోలుకున్న షమీ తిరిగి వన్డే జట్టులోకి వచ్చాడు. టీ20 జట్టు: హార్దిక్ పాండ్యా (కెప్టెన్), ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్, దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, సంజూ శాంసన్, వాషింగ్టన్ సుందర్, యుజ్వేంద్ర చాహల్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్, హర్షల్, ఉమ్రాన్, శివమ్ మావి, ముఖేశ్ కుమార్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038